


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 260 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 27 జనవరి 2026 | వెల : 4/-





## రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు
# శక్తిమంతమైన ప్రతీక

- గణతంత్ర దినోత్సవ పరేడ్ జాతీయ గర్వానికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు
- పరేడ్ మన ప్రజాస్వామ్య బలాన్ని, వారసత్వ సంపదను చాటిచెప్పిందని ప్రశంస
- వేడుకల అనంతరం సంప్రదాయాన్ని పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచిన ప్రధాని
- ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన మోదీకి ఘన స్వాగతం
- భారత భద్రతా వ్యవస్థల శక్తిసామర్థ్యాలు అద్భుతమని కొనియాడిన ప్రధాని

## భిన్నత్వంలో ఏకత్వం..

- తలపాగాతో సందేశమిచ్చిన ప్రధాని మోదీ
- 77వ గణతంత్ర వేడుకల్లో రాజస్థానీ తరహా తలపాగాతో ప్రధాని
- ఎరుపు రంగు టై-డై వస్త్రంపై బంగారు జరీ వర్క్‌తో ప్రత్యేక ఆకర్షణ
- ప్రతి ఏటా విభిన్న సంస్కృతులకు ప్రతీకగా తలపాగాలు ధరిస్తున్న మోదీ
- గతేడాది ఎరుపు, పసుపు రంగుల బాంధేజ్ తలపాగా ధరించిన ప్రధాని



## గ్లోబల్ స్కిల్‌హబ్‌గా
# తెలంగాణ

మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా తెలంగాణ ముందుకు సాగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. రైజింగ్ తెలంగాణ-2047 సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుందని తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.


## జాతీయ జెండా ఎగరేసిన గవర్నర్



- తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ స్కిల్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు
- గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క
- "మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా తెలంగాణ సాగుతోంది
- ప్రజాప్రభుత్వం ఇటీవలే రైజింగ్ తెలంగాణ డాక్యుమెంట్ ఆవిష్కరించింది
- తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం, మంత్రులు, స్పీకర్
- అసెంబ్లీ, మండలి, సచివాలయంలోనూ రిపబ్లిక్ డే సంబరాలు

హైదరాబాద్

తెలంగాణ వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అధికారిక కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. అంతకుముందు తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రాష్ట్ర సచివాలయంతో పాటు జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లోనూ రిపబ్లిక్ డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను, రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో దేశభక్తి వాతావరణం - మిగతా3లో



## రష్యాలో కార్మికుల కొరత..

- భారీగా భారతీయుల నియామకానికి రంగం సిద్ధం
- కార్మికుల కొరతతో రష్యాలో భారీగా భారతీయ నియామకాలు
- ఈ ఏడాది 40,000 మందిని తీసుకోనున్నట్లు అంచనా
- కార్మికుల తరలింపుపై ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు
- రష్యాలో 30 లక్షల మంది నైపుణ్య నిపుణుల కొరత



## భారత్ తో ట్రేడ్ డీల్‌కు ఆ ముగ్గురూ అడ్డుపడ్డారు

- ట్రంప్ పై సెనేటర్ విమర్శలు
- ట్రంప్ ప్రభుత్వంలో అంతర్గత విభేదాలు
- అధ్యక్షుడిపై ఆరోపణలు గుప్పించిన టెక్సస్ సెనేటర్ టెడ్ క్రూజ్
- టారిఫ్‌లు వద్దన్నందుకు ట్రంప్ తనపై అరిచాడని వెల్లడి

## ఇందిరమ్మ ఇళ్లపై
# గుడ్‌న్యూస్



- త్వరలో వారికి స్థలంతో పాటు ఇళ్లు ఫ్రీ..
- పట్టణ ప్రాంతాల్లోని పేదలకు త్వరలో ఉచితంగా 72 గజాల స్థలం
- తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల కోసం లక్షల మంది అర్హులు ఎదురుచూస్తున్నారు
- తమకు ప్రభుత్వం నుంచి ఎప్పుడెప్పుడు మంజూరు అవుతాయా అని కళ్లు కాయలు కాసేలా చూస్తున్నారు
- వీరికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది
- త్వరలో వారికి ఇంటి స్థలంతో పాటు ఇళ్లను మంజూరు చేయనుంది

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని వెంటనే ప్రారంభించి అర్హులైనవారికి కొత్త ఇళ్లను మంజూరు చేస్తోంది. దశలవారీగా అర్హులకు ఇళ్లను మంజూరు చేస్తూ నిధులు విడుదల చేస్తోంది. ఇళ్లు పూర్తయ్యే దశలను బట్టి ప్రతీవారం లబ్దిదారులకు నిధులు విడుదల చేస్తోంది. ప్రస్తుతం గ్రామాలు, పట్టణాల్లో ఇల్లు కట్టుకోవాలనుకునేవారికి లబ్ది చేకూర్చుతుండగా.. త్వరలో నగరాల్లో ఉంటున్నవారికి కూడా ఇళ్లను - మిగతా3లో



## హైదరాబాద్‌లో చిన్నారి ప్రాణాలు తీసిన
# చైనా మాంజా

- కూకట్‌పల్లిలో మాంజా కారణంగా ఐదేళ్ల బాలిక మృతి
- ఇద్దరు కుమార్తెలతో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఘటన
- బాలిక మెడకు చుట్టుకుని కిందపడి అక్కడికక్కడే మృతి

హైదరాబాద్

చైనా మాంజా కారణంగా మరో విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో ఐదేళ్ల బాలిక మాంజా కారణంగా ప్రాణాలు కోల్పోయింది. మేడ్చల్ జిల్లా ఖాజీపల్లి నుంచి తండ్రితో పాటు ఇద్దరు - మిగతా3లో




# తగ్గనున్న కార్ల ధరలు!

- భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..
- విజయవంతమైన భారత్ ప్రపంచానికి ఎంతో మేలు చేస్తుందన్న ఈయూ అధ్యక్షురాలు
- భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందానికి రంగం సిద్ధం
- ఈ ఒప్పందంతో 200 కోట్ల మందితో అతిపెద్ద మార్కెట్ ఏర్పాటు
- యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలు భారీగా తగ్గే అవకాశం

# కర్తవ్యపథ్‌లో రిపబ్లిక్ డే

## జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

- కర్తవ్యపథ్‌లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు
- వేడుకలపై పూలవర్షం కురిపించిన 4 ఎంఐ-17 హెలికాప్టర్లు
- పరేడ్‌లో పాల్గొన్న ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక బృందం
- ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థను ప్రదర్శించిన త్రివిధదళాలు



# బెల్లంపల్లి మున్సిపాలిటీలో గణతంత్ర వేడుకలు





**వార్డుల వారీగా పతాకావిష్కరణ చేసిన ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి**

**బెల్లంపల్లి,జనవరి26(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి బెల్లంపల్లి మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో పర్యటిస్తూ జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.సోమవారం ఉదయం 7:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, తాపీ సంఘం అభ్యాస పాఠశాల, సుభాష్ నగర్,కాల్‌టెక్స్ ఏరియాలో నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం ఏఎంసీ చౌరస్తా వద్ద మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ కాక వెంకటస్వామి విగ్రహానికి, కాంటా చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గణతంత్ర దినోత్సవం రాజ్యాంగ విలువలు,స్వేచ్ఛ,సమానత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు.దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జనవరి26 (సూర్యరేఖ)**రామగుండం పోలీస్ కమిషనరేట్,లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...పోలీసులు నిరంతరం చట్టాన్ని గౌరవిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. భారత రాజ్యాంగం ద్వారా దేశ పౌరులకు సమానత్వం,స్వేచ్ఛ,న్యాయం వంటి మౌలిక విలువలు లభించాయని తెలిపారు.ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.చట్టాలను గౌరవిస్తూ,సామాజిక బాధ్యతతో ప్రతి పౌరుడు మెలగాలని సూచించారు.మన రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో ఈరోజు మనం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామని,ప్రతి భారతీయుడి హృదయంలో గణతంత్ర దినోత్సవం ఒక ప్రత్యేకమైన దినమని,ఎందరో త్యాగధనుల త్యాగఫలితమే గణతంత్ర దినోత్సవమని తెలిపారు.పోలీసు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు,సిబ్బందికి సీపీ స్వహస్తాలతో ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,ఏసీపీ స్పెషల్ బ్రాంచ్ నాగేంద్రగౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, వివిధ ఇన్స్పెక్టర్లు,ఏఓ శ్రీనివాస్,సీఐలు, ఆర్ఐలు ఎస్ఐలు ఆర్ఎస్ఐలు,వివిధ వింగ్స్ సిబ్బంది,సీపీఓ సిబ్బంది సీఏఆర్ హెడ్క్వార్టర్స్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ విజేత నెవర్ గివ్అప్ టీమ్ కు బహుమతి అందచేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్,జనవరి 26(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ ఇంద్రానగర్ చిన్నచెరువులో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరరావు అద్వర్యంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన బిఎల్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ జనవరి 26తారీఖున ఘనంగా ముగిసింది.ప్రథమ బహుమతి నెవర్ గివ్అప్ టీంకు రూ.30వేలు, ద్వితీయ బహుమతి ఆర్ఎన్ టిమ్ కు రూ.15 వేలు,కప్పును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. గెలుపు ఓటములు సహజమని వాటిని పట్టించుకోకుండా ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన అవసరం ఉందని యువతకు సూచించారు.బిఎల్ఆర్ టోర్నమెంటును ఘనంగా నిర్వహించిన గంధం జ్యోత్స్న నాగేశ్వరరావుని ఎమ్మెల్యే అభినందించారు.రాబోయే రోజుల్లో ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహిస్తే తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్పొరేటర్ మల్లాపూర్ పన్నాల దేవేందర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి,సంధ్య,దయాకర్ రెడ్డి,కొప్పు నర్సింగ్ రావు,సూరం శంకర్,చాంద్ పాషా శంకరన్న, సాయి,సమీర్,జేసీబీ రాజు,శ్రీకాంత్ గౌడ్ మనీష్ సాలార్ మహేందర్ సాగర్,ఆపిల్ శీను, మారుతి,శ్రీనివాస్,రవికిరణ్,మున్నా,లడ్డు, రామకృష్ణ,రాజు,ప్రేమ్,శ్రీనివాస్ రెడ్డి,నందు,భాగ్య క్రీడాకారులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**ఉప్పల్,జనవరి26(సూర్యరేఖ)**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా,ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జండా ఆవిష్కరణ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ వేడుకల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగిరెడ్డి తౌఫిక్,బొపనపల్లి సుధాకర్ రెడ్డి అంజయ్యగుప్తా బజార్ జగన్నాథ్ గౌడ్,ఈగ అంజన్న బాకారం లక్ష్మణ్,తెల్కల మోహన్ రెడ్డి రఫీక్ బకారం లక్ష్మణ్,జలీల్ పాషా,తుమ్మల దేవిరెడ్డి కొంపల్లి బాలరాజు,ఆకిటి అఘాంరెడ్డి భాస్కర్ రెడ్డి,భూత్కూర్ మధన్ గౌడ్, ఖజా మౌలానా సుంకు శేఖర్ రెడ్డి,చింతకింది శ్రీనివాస్ అన్వార్ పాషా,నాగూర్ బాషా,పీరంబీ, సుశీల,గీత సుజాత సుద్దమ్మ మల్లికార్జున్,తిరుపతి, వీరేష్ ప్రశాంత్ రెడ్డి,పాస్తం శ్రీరాములు,తుర్పటి జంగయ్య,రఘు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## జాతీయ జెండాకు అవమానం..తలకిందులుగా ఎగరేసిన ఎమ్మెల్యే



**సిద్ధిపేట,జనవరి26(సూర్యరేఖ)** సిద్ధిపేట జిల్లా దుబ్బాక గాంధీచౌక్ వద్ద జాతీయ జెండాను తలకిందులుగా ఎగుర వేశారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఎగరేశారు.వెంటనే అప్రమత్తమే సరైన క్రమంలోకి మార్చారు.అయితే జెండా తలకిందులుగా ఎగరడంతో కొద్ది సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## బెల్లంపల్లి గంగారంనగర్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**బెల్లంపల్లి,జనవరి26(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణం 13వ వార్డు గంగారంనగర్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గంగారంనగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద జాతీయ పతాకావిష్కరణ చేశారు.అనంతరం కాల్‌టెక్స్ ప్రాంతంలో శాసనసభ్యుడు గడ్డం వినోద్ వెంకటస్వామి,బండి ప్రభాకర్ యాదవ్ కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.తరువాత గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన టూటౌన్ ఎస్సై కిరణ్ కుమార్ చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ జరిగింది.ఈ వేడుకల్లో పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,యువజన కాంగ్రెస్,మైనార్టీ, ఎస్సీ,బీసీ విభాగాల నాయకులు,13వ వార్డు కాంగ్రెస్ కార్యకర్తలు,మహిళా నాయకులు,పార్టీ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ బండి ప్రభాకర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాంపూర్ ఉన్నత పాఠశాలలో రూ.15 వేల విలువ గల టీషర్టులు అందజేత..



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జనవరి26(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు గతంలో అదే పాఠశాలలో చదువుకున్న చంద్రశేఖర్ గౌడ్ రూ.15 వేల విలువగల టీషర్టులను సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అందజేశారు.ఆ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టీషర్ట్ లు అవసరము ఉంది.ఎవరైనా దాతలు ముందుకు వచ్చి టీషర్టులు అందజేయాలని ప్రధానోపాధ్యాయు రాలు కోరగా అదే గ్రామానికి చెందిన ఓరగంటి సత్యనారాయణ తన మిత్రుడైన ముంబైలో వ్యాపారంలో తీగల చంద్రశేఖర్ గౌడ్ స్థిరపడ్డాడు.ఈ విషయం అతని తెలిపారు.చంద్రశేఖర్ చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలలో నావంతు కృషి చేస్తాను అని చెప్పి వెంటనే రూ.15 వేలు పంపించి విద్యార్థులకు టీషర్టులు తన మిత్రుడైన ఓరగంటి సత్యం ద్వారా షర్టులు తీసుకువచ్చి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రమేష్,గ్రామ సర్పంచ్ రామయ్య,ఉప సర్పంచ్ కొండేటి వెంకటేష్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**మేడ్చల్,జనవరి26 (సూర్యరేఖ)** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా కేంద్ర గ్రంథాలయము ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను ప్రజాస్వామ్య విలువలను వివరించి యువత చదువు ద్వారా జ్ఞానం సంపాదించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా మారి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక రాజకీయ నాయకులు,జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది, గ్రంథాలయ విద్యార్థులు,పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో విరిగిన జెండా..!

**మంత్రికి తప్పిన ప్రమాదం..**
**మక్తల్ తహసిల్దార్ కార్యాలయంలో సంఘటన**

**ధన్వాడ జనవరి 26 (సూర్య రేఖ)** రోజురోజుకు ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్లక్ష్యం పెరిగిపోతుంది.రిపబ్లిక్ డే అనేది దేశమంతటా జరుపుకునే గొప్ప పండుగ.అలాంటి పండుగకు జాతీయ జెండాను ఆవిష్కరించి దేశాన్ని,భారత రాజ్యాంగాన్ని మన గౌరవించడం సంప్రదాయం.. అయితే ఇక్కడ మాత్రం అధికారుల,సిబ్బంది తీరు విమర్శలకు దారితీస్తుంది.జాతీయ పతాక ఆవిష్కరణకు కావలసిన జెండా కర్రను జాగ్రత్తగా పరిశీలించి ఆపై వేడుకలకు సిద్ధం చేయాలి..కానీ అక్కడ అదేమి చేసుకోకుండా చూసి చూడనట్లుగా వ్యవహరించడం వల్ల ఓ మంత్రికి తృటిలో ప్రమాదం తప్పింది.అంతేకాదు రిపబ్లిక్ ఈ రోజున ఇలా జరగడం ఒక బాధాకరమైన విషయం. వివరాలలోకి వెళితే..గణతంత్ర దినోత్సవ వేడుకల వేళ మంత్రి వాకిటి శ్రీహరికి త్రుటిలో ప్రమాదం తప్పింది.77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట్ జిల్లా మక్తల్ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. వేలాది మంది ప్రజలు, విద్యార్థులు,అధికారుల సమక్షంలో మంత్రి జెండాను ఆవిష్కరించేందుకు సిద్ధమయ్యారు.ఆయన జెండాను ఎగురవేయడానికి తాడును లాగుతున్న తరుణంలో ఆ బరువుకు జెండా కర్ర మధ్యలోకి విరిగి కిందకు పడిపోయింది.అయితే విరిగిపడిన కర్ర మంత్రి



వాకిటి శ్రీహరికి అత్యంత సమీపంలో పడింది. ఆయన అప్రమత్తంగా పక్కకు తప్పుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది.అయితే,ఈ హఠాత్పరిణామంతో అక్కడున్న ఒక వ్యక్తికి గాయాలయ్యాయి.వెంటనే అప్రమత్తమైన సిబ్బంది బాధితుడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

## గణతంత్ర దినోత్సవ జండా ఆవిష్కరణ..



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జనవరి26 (సూర్యరేఖ)** బ్రిలియంట్ సంస్థ చైర్మన్ సిరి పురం సత్యనారాయణ సోమవారం మంచిర్యాల జిల్లా దండ పెల్లి మండలం మేదరిపెట్ లక్షెట్టిపేట్ మంచిర్యాలలో తన సంస్థకు సంబంధించిన బ్రిలియంట్ పాఠశాలలను గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. మొదట మేదరి పేటలో గల పాఠశాలలో జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవం గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. తధానంతరం విద్యార్థులు పుస్తకాన్ని చదవడం కాకుండా తల్లిదండ్రులను ఉపాధ్యాయులను, పెద్దలను గౌరవించడం వారితో మర్యాదపూర్వకంగా మెలగడం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లేష్, ఇంచార్జ్ తులసిరామ్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు..




**నాంపల్లి,హైదరాబాద్,జనవరి 26(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ లోని గాయత్రీనగర్ ప్రాంతంలో గల న్యూఈడెన్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ సుకన్య ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాఠశాల డైరెక్టర్ శశిపాల్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మిన్ ఇంచార్జ్ ఇంచార్జ్ సుజాత,ఇంచార్జ్,లు అఖిల్,హేమలత,కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం..

**భోహిని దర్శన్**



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి26 (సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ లోని గోపి హోటల్ ప్రాంతంలో డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలల్లో ముఖ్యఅతిధిగా డివిజన్ బీజేపీ కార్పొరేటర్ భోహిని దర్శన్ పాల్గొని భారత మాత,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటిం జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నేటి మన సంతోషాలకు కారకులైన అమరవీరుల త్యాగాలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు.అనంతరం నేతలకు,ప్రజలకు మిఠాయిలు పంచి పెడుతూ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నేతలు అమర్ నాథ్,మనీష్ జైన్,వెంకటేష్, సతీష్,జగదీష్ శ్రవణ్,ఆనంద్,నరేష్ గుప్తా,సంతోష్ తదితర నాయకులు పాల్గొన్నారు

## కిష్టాపూర్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**మేడ్చల్,జనవరి26(సూర్యరేఖ)** భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జీహెచ్ ఎంసీ పరిధి కిష్టాపూర్-పూడూర్ డివిజన్ లోని కిష్టాపూర్ లో మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యంగం అని,మన దేశానికి గణతంత్ర దేశంగా ప్రకటించిన రోజు ఈ రోజు అని పేర్కొన్నారు. రాజ్యాంగ స్పూర్తిని గుర్తుంచుకొని,ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గు వెంకటేష్, డబిలిపురం నరేష్,మంత్రి కుమార్,పి. అర్జున్, టి.రవి,సిహెచ్. బిక్షపతి, పి.వెంకీ,పి.కృష్ణ, తుడుం,ఇవంత్, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ను బాధితులకి అప్పగింత..

**ఎస్ఐ రాజేష్**




**నిజాంపేట,జనవరి26 (సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన బోయిని భాస్కర్,అనే వ్యక్తి కల్వకుంట గ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో తన మొబైల్ ఫోన్ పడిపోవడం జరిగింది.అతను వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ లో సంప్రదించగా సిఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా ట్రాప్ చేసి సోమవారం బాధితుడి యొక్క ఫోను అందించడం జరిగిందని ఎస్సై రాజేష్ తెలిపారు. మొబైల్ ఫోన్ పోయినట్లయితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లయితే పోయినా ఫోను తిరిగి పొందవచ్చన్నారు.

## దేశ స్వాతంత్ర్యంకై ఎందరో అమరులై,పోరాడి సాధించిన రోజు..




**నాంపల్లి,హైదరాబాద్,జనవరి 26 (సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ ప్రాంతంలోని శారదా నగర్ కాలనీ సర్కిల్ వద్ద గల న్యూజెన్ ఉన్నత పాఠశాలలో న్యూజెన్ హైస్కూల్ ప్రిన్సిపల్ స్వేతా కాపూరి ఆధ్వర్యంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలల్లో ముఖ్య అతిధిగా న్యూజెన్ హైస్కూల్ కరస్పాండెంట్, తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా)ఆసిఫ్ నగర్ మండల కమిటీ అద్యక్షులు రవి కుమార్ కాపూరి పాల్గొని పతాకా విష్కరణ గావించారు.అనంతరం చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో అమరవీరులను, త్యాగమూర్తులను స్మరించుకోవలసిన రోజు ఈ రోజు అన్నారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు జాతీయ అగ్రశ్రేణి క్రీడలకు కోచింగ్ అవసరమని అందుకోసం ఇంటెన్సివ్ క్యాంపులను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.

## ప్రజా సంక్షేమం,సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పనిచేస్తుంది..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి26 (సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ లోని భరత్ నగర్ యూత్ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలల్లో ముఖ్యఅతిధిగా మిత్ర అసోసియేట్ ఛైర్మెన్,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రముఖ సంఘ సేవకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ,యువ నేత మిత్ర అభిషేక్,లు పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్బంగా మిత్ర కృష్ణ మాట్లాడుతూ...పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. యువకులకు ఉద్యోగాల కల్పన,రైతుల సంక్షేమం సహా అనేక అభివృద్ధి పనులపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు.సమగ్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నట్లు మిత్ర కృష్ణ వెల్లడించారు.

## రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి..

**బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.వనితారెడ్డి**



**రాజేందర్ నగర్,జనవరి 26(సూర్యరేఖ)** రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.వనితారెడ్డి అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఉప్పరపల్లి మారుతి ఎంక్లేవ్ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన వేడుకలలో డాక్టర్ పద్మమణి,అరుంధతి,లతో కలిసి జాతీయ జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా ఎం.వనితారెడ్డి మాట్లాడుతూ. రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు.రాజ్యాంగ ఫలాలు సామాన్యులకు కూడా అందాలని అన్నారు.ఇందుకోసం పాటుపడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సామాజిక,ఆర్థిక సమానత్వం దిశగా అందరూ కృషి చేయాలని ఉద్భోధించారు.బాబాసాహెబ్ ఆశయాలు నెరవేరేలా సమాజం మారాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ప్రభాత ఉదయం ఎడిటర్ ఎం.దామోదర్ రెడ్డి,కాలనీ ప్రతినిధులు డాక్టర్ దుర్గాప్రసాద్,చైతన్య విలాస్ కాలనీ ప్రతినిధులు వేణుగోపాల్,రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో త్యాగధనుల పోరాటాలతోనే భారత దేశంకు స్వతంత్రం సిధించింది..




**నాంపల్లి,హైదరాబాద్,జనవరి26 (సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ ప్రాంతంలోని దిశ్లోక ఉన్నత పాఠశాలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలల్లో ముఖ్యఅతిధిగా శ్లోక ఉన్నత పాఠశాల డైరేక్టర్, ప్రిన్సిపల్ నాగేశ్వర్రావు పాల్గొని పతాకావిష్కరణ గావించారు. అనంతరం చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎందరో మహానుభావుల త్యాగంతోనే స్వతంత్రం సాధించిందని అన్నారు.దశాబ్దాల స్వాతంత్య పోరాటస్ఫూర్తికి, ఆకాంక్షలకు అక్షర రూపమిచ్చిన..భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభదినం దేశ ప్రజలందరికీ పండుగ రోజు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరేక్టర్లు ఎం.తిరుమలరావు, ఎస్.రతన్ ప్రకాష్ జైస్వాల్,బి. అన్వేష్,వైస్ ప్రిన్సిపాల్ వి.అమిత్ చరణ్,కోఆర్డినేటర్ మాలతి,తదితరులు పాల్గోన్నారు.

## జైస్వాల్ సిరిమోరియా పరివార్ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి 26 (సూర్యరేఖ)** జైస్వాల్ సిరిమోరియా పరివార్,జెస్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో పురాణపూల్ సర్కిల్ వద్ద నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాజేద్రప్రసాద్ జైస్వాల్ పాల్గొని పతాకావిష్కరణ గావించడం జరిగింది.ఈ సందర్భంగా జైస్వాల్ మాట్లాడుతూ. శాంతిని కాంక్షిస్తూ మతసామరస్యాలను కాపాడేందుకు పతాకావిష్కరణ గావించడం జరుగుతుందని రాజేద్రప్రసాద్ జైస్వాల్ పేర్కోన్నారు.తమ పూర్వికుల కాలం నుండి వేదిక ద్వారా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉదయ్ రాజ్,వినయ్ రాజ్,నరేంద్ర ప్రసాద్,రవిందర్,జితేందర్, మహావీర్,కళ్యాన్, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల స్వాతంత్య పోరాటంతో భారత దేశం స్వతంత్రం సిదించింది..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి 26 (సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ యందలి లక్ష్మినర్సిహ్మనగర్ ప్రాంతం లోని విఘేశ్వరా ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో విఘ్నేశ్వర ఉన్నత పాఠశాల కరస్పాండెంట్, తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా)రాష్ట్ర ప్రతినిధి బీరప్పగారి గాలయ్య పాల్గొని పతాకావిష్కరణ గావించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, చిన్నారులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దశాబ్దాల స్వాతంత్య సమరయోధుల పోరాటస్ఫూర్తితో లభించింది.నేటి భారత దేశం స్వతంత్రం అన్నారు.ఇది నా దేశం గొప్ప ప్రజాస్వామ్య దేశం,నా దేశం గొప్ప రాజ్యాంగబద్ధమైన దేశం,నా దేశం నా భారతదేశం అని కాలరెత్తి చెప్పుకునే స్థాయిని కల్పించిన రోజు ఇది అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు సంజు ఆఫ్సా,హారిక రెడ్డి,ఆశియా,నైలా,హేమ,లావణ్య తదితరులు పాల్గోన్నారు

## షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు,క్యాలెండర్ ఆవిష్కరణ..



**నాంపల్లి, హైదరాబాద్, జనవరి 26 (సూర్యరేఖ)** లంగర్ హౌస్ డివిజన్ పరిధిలోని హరిదాసుపుర కమ్యూనిటీ హాల్ వద్ద షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రాజేశ్వర్, జనరల్ సెక్రెటరీ బాలక్ దాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ భోగి మహేష్,అడ్వైజర్లు ఎల్లమయ్య,జ్ఞానేశ్వర్ తదితర కమిటీ సభ్యులు పాల్గొని పతాక ఆవిష్కరణ గావించి,నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం, తదనంతరం సొసైటీ ఆధ్వర్యంలో బీద పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

# ధన్వాడలో ఘనంగా గణతంత్ర వేడుకలు..







**ఉత్తమ బిఎల్ఓలకు ప్రశంస పత్రాలు అందజేత..**

**ధన్వాడ,జనవరి26(సూర్యరేఖ)** ధన్వాడతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ సింధుజ, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జ్యోతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అఫ్జల్, బాలుర పోలీస్ స్టేషన్లో ఎస్సై చంద్రశేఖర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ కుమార్, బాలికల ఉన్నత పాఠశాలలో జిహెచ్ఎం సంగీత, సింగల్ విండో కార్యాలయంలో సీఈవో వెంకట రాములు,సాంఘిక సంక్షేమ హాస్టల్లో వార్డెన్ సాయి రెడ్డి,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్,భారతి విద్యానికేతన్ లో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, శ్రీసాయి సరస్వతి విద్యామందిర్ లో ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు నరసింహనాయుడు ముదిరాజ్,లు జాతీయ జెండాలను ఎగురవేశారు అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలకు ప్రశంస పత్రాలను అందించారు ఓటర్ ఓటర్ డే సందర్భంగా గత స్థానిక ఎన్నికల్లో బాగా పనిచేసిన బిఎల్వోలు పంది రాఘవేందర్ లావణ్య వెంకటేష్ రాంబాబు,తో పాటు పలువురు ప్రశంస పత్రాలను అందుకున్నారు

# బీఆర్ఎస్ కు భారీ షాక్





**ఉప్పల్ నియోజకవర్గంలో బీర్ఎస్ పార్టీ వీడుతున్న నేతలు,కార్యకర్తలు..**
**కాంగ్రెస్ లో భారీ ఎత్తున చేరికలు..**

**ఉప్పల్,జనవరి26(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. మల్లాపూర్ లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారు మల్లాపూర్ డివిజన్ వారాల విజయరెడ్డి,బ్రహ్మపురి కాలనీ అధ్యక్షుడు బంగారోజు విశ్వరూపచారి, కొండల్ రెడ్డి,భూపాల్ రెడ్డి, గురువయ్య ఖలీల్ సూది నరేందర్,ప్రదీప్,ప్రతాప్ రెడ్డి, చెన్నయ్య నాగేష్,శ్రీనివాస్ రెడ్డి,మోహన్ రెడ్డి, నూర్, అత్తర్, భాష,సలీం,సోహెల్,ఎండి మీరు, నదీమ్ అలీ ఖాసీం అజ్మత్ లల్లు,భాష,రమేష్ శ్రీనాథ్ విజయ్ పరమేష్,శ్రీకాంత్,ఇమ్రాన్,ఖదీర్, సోయల్ గణేష్ హరిలాల్ మల్లికార్జున్ కెవిన్ భాను బన్నీ శశి జశ్వంత్ కిరణ్,నరేష్,దేవి ప్రసాద్,దినేష్ కుమార్ భానుచారి వెంకట్ వీర కార్తీక్ వినయ్ విష్ణు, అజాం పద్మ సుజాత,స్వరూప రజిత సుల్తానా గౌసియా హలీమా ఉబీన,యాస్మిన్, ఉమ్మిర మున్ని అక్షయ,సోఫియా, సుల్తానా మరియు మల్లాపూర్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో నెమలి అనిల్,డివిజన్ అధ్యక్షులు కప్రసాయిగౌడ్, ఎస్. వి..కిట్టు,పీజీ.సుదర్శన్, దంతూరి రాజు కోయలకొండ రాజేష్,ప్రభాకర్ రెడ్డి,మధుసూధన్ రెడ్డి,జానీ భాయ్,జమీలా బేగం,శైలజ గౌడ్,జయంత్,సాయి, వినేష్ యాదవ్ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కొల్చారం మండల వ్యాప్తంగా ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







**గ్రామ గ్రామాన రెపరెపలాడిన జాతీయ జెండా**

**కొల్చారం,జనవరి26(సూర్యరేఖ)** స్వాతంత్ర భావతావనిని పరిపాలనా పరంగా..అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని ఆవిష్కరించిన సుదినం గణతంత్ర దినోత్సవం అని కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,ప్రధాన కూడళ్ళు, పాఠశాలలు,యువజన సంఘాల కార్యాలయాల వద్ద జాతీయ పతాకవిష్కరణ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కొల్చారం తాహసిల్దార్ కార్యాలయం వద్ద తాహసిల్దార్ శ్రీనివాసాచారి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా,మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ ఉమారాణి,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అహ్మద్ మోహినుద్దీన్,వ్యవసాయ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ శేఖర్, అప్పాజీపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గజినీ వెంకటగౌడ్,పోతంశెట్టిపల్లి గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ దయాకర్ గౌడ్, రంగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ స్వర్ణలత విజయకుమార్,పైతర గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ రవితేజరెడ్డి, తుక్కాపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచి దొడ్ల ఆంజనేయులు, ఏటిగడ్డ మాందాపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ విమలమ్మ గోపాల్ రెడ్డి,సంగాయిపేట గ్రామపంచాయతీ వద్ద పుర్ర కాంతమ్మ ప్రభాకర్, ఎనగండ్ల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ లక్ష్మీ పెంటయ్య, కోనాపూర్ గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ మోత్కు నిర్మల మల్లేశం చిన్నగంపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,వస్త్రంతండా గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ వినోద్ నాయక్, సీతారాం తండా గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ కమ్లి మోహన్ నాయక్,వరిగుంతం గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ యోహాను, రాంపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ నెల్లీ రాజు,కొంగోడు గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ స్వామి,పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ వద్ద సర్పంచు లతాశ్రీ చంద్రశేఖర్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ కావించి జాతీయ గీతాన్ని ఆలపించారు.

## హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియెషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు..



**నాంపల్లి, హైదరాబాద్,జనవరి26(సూర్యరేఖ)** కార్వాన్ ప్రాంతంలోని హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియెషన్ ఆధ్వర్యంలో హనుమాన్ స్ట్రీట్ సర్కిల్లో ఏర్పాటు చేసిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలల్లో ముఖ్యఅతిథిగా అధ్యక్షులు నామని రాజు,అతిధిగా సలహాదారులు ఆర్.ప్రేమచారి,లు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్బంగా వివిధ వేషధారణలో పాల్గొన్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల భాస్కర్,ట్రెజరర్ ఆర్.రమేష్ చారి,వి.రమేష్, పి.సంపత్, అశోక్,లక్ష్మణ్,అంగన్వాడీ టీచర్ సునీత,అన్నపూర్ణ,తదితరులు పాల్గొన్నారు

## భీమారంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**చెన్నూర్,జనవరి26(సూర్యరేఖ)** భీమారంలో చేకూర్తి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి,భారత రాజ్యాంగ ప్రాముఖ్యత,ప్రజాస్వామ్య విలువలపై నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. దేశ ఐక్యత,సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశానికి సేవ చేయాలనే సంకల్పాన్ని మరోసారి పునరుద్ఘాటిస్తూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులతో గణతంత్ర వేడుకల్లో కాంగ్రెస్ నేత గజ్రే కిషన్



**నాంపల్లి, హైదరాబాద్,జనవరి26(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ ఇమాంపురా ప్రాంతంలోని ప్రభుత్వ అప్పర్ ప్రయిమరీ పాఠశాలలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలల్లో ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జియాగూడ డివిజన్ అధ్యక్షులు గజ్రే కిషన్ పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్బంగా వారు చిన్నారులతో మమేకమై మాట్లాడుతూ..భారత రాజ్యాంగం దేశ పౌరుల హక్కులు బాధ్యతలు,కర్తవ్యాలు పరిరక్షించడంలో కీలకపాత్ర పోషిస్తుందని రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల అమలు ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కూరాకుల కృష్ణ,రాకేష్ కుమార్,కీర్తి రాకేష్,ప్రేమకుమార్,సయ్యద్ హబీబ్,షేక్ షకీలా,వనజ దుర్గ శ్యామల,పాఠశాల ఉపాధ్యాయులు ఐమాస్,తదితర నేతలు పాల్గొన్నారు.

## బాలాజీనగర్ కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**నాంపల్లి, హైదరాబాద్,జనవరి 26 (సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ లోని బాలాజీనగర్ కాలనీలో బాలాజీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సామ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాలనీ అధ్యక్షులు వీరంకి వెంకట్రావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి,జెండా వందనం గావించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...మన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రాత్మకమైన,మహత్తరమైన పర్వదినమే గణతంత్ర దినోత్సవం అన్నారు. ఇటీవల సామ సురేందర్ రెడ్డి నేతృత్వంలో సంస్కృతి సాంప్రదాయాలకు ప్రోత్సహిస్తూ నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు సామ సురేందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేయబడింది. వెన్నెలకు మొదటి బహుమతి పట్టు చీర,శ్రీమతి వెంకటేశ్వరికి రెండో బహుమతి మిక్సీ,మూడో బహుమతి విజయ టీచర్,జి.కవిత లకు ఇద్దరు విజేతలకు రైస్ కుక్కర్లు అందిచారు. పోటీలో పాల్గొని అందంగా ముగ్గులు వేసిన వారిలో అర్హులైన 7మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. బాలాజీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పతావిష్కరణ చేసిన కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్





**ఉప్పల్,జనవరి26(సూర్యరేఖ)** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,తో కలిసి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చిల్కానగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి జండా ఆవిష్కరించారు. డివిజన్లోని బీరప్పగడ్డ లైబ్రరీ వద్ద,రామాలయం వెనకాల,సౌత్ ప్రశాంత్ నగర్ లో,ఇందిరానగర్ కాలనీలో,అంబేద్కర్ నగర్ గవర్నమెంట్ స్కూల్లో, సాయిరాంనగర్ కాలనీలో, చిల్కానగర్ గుట్టపై, జాహిద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎంజిఆర్ఐ వద్ద స్ట్రీట్ వందర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన జాతీయ జండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, మహిళలు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు,కమిటీ సభ్యులు,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్,కాలనీ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి



**బెల్లంపల్లి,జనవరి26(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.సంపత్ రెడ్డి మాట్లాడుతూ. స్వాతంత్ర్యం రాజ్యాంగం గొప్ప దర్పణమని, సమర యోధుల త్యాగాలు, మహానీయుల ఆలోచనలు మన దేశ అభివృద్ధికి మూలస్తంభాలు కావాలని గుర్తు చేశారు.అలాగే మున్సిపల్ శాఖలో సామాజిక సంక్షేమం,పట్టణ సౌకర్యాల సవరణలు,పారదర్శక పాలన,విద్య, ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణకు సంబంధించి కొనసాగుతున్న సంస్కరణలపై వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది, పాఠశాలలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**ఉప్పల్,జనవరి26(సూర్యరేఖ)** చిలుకానగర్ శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిల్కానగర్‌లోని బొడ్రాయి ప్రాంతంలో సంఘం అధ్యక్షులు సకినాల ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా భారతదేశ ప్రజలంతా కలిసిమెలిసి జరుపుకునే జాతీయ పండుగ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బెజగం శ్రీనివాస్,కోశాధికారి పెండెం నాగర్జున,ముఖ్య సలహాదారులు దేవసాని బాలచందర్,వడ్డేపల్లి కిషోర్,బోడ విద్యాసాగర్, దాసరి శ్రీనివాస్,బదుగు రాములు అడ్డగట్ల బావానందం,పెద్ద బొమ్మ రమేష్,చిందం నవీన్,బోడ అశోక్ కుమార్,వల్లాల కృష్ణ,గుంజరి కుమార్, చింటు కనకదుర్గ,పాము అంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జాతీయ జెండా




**మేడ్చల్,జనవరి26(సూర్యరేఖ)**జిహెచ్ఎంసి పరిధిలోని మేడ్చల్ సర్కిల్ లో 77వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ అమలును సూచిస్తుందని అన్నారు.ఈ రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డా. బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ శిల్పిగా కీలక పాత్ర పోషించారని ఆయన నాయకత్వంలోనే ప్రజాస్వామ్య,సార్వభౌమ దేశంగా భారత్ అవతరించిందని తెలిపారు.సుదీర్ఘ చర్చలు, సంప్రదింపుల తర్వాత భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన ప్రధానపాత్ర పోషించారని అన్నారు.రాజ్యాంగం ద్వారా కుల,వర్గ బేధాలను తొలగించి,ప్రాథమిక హక్కులను కల్పించడంలో అంబేద్కర్ కృషి మరువలేదు మరువలేనిది అని తెలిపారు. 1950 జనవరి26, 1935 నాటి భారత ప్రభుత్వ చట్టాన్ని రద్దు చేసి, అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఈ రోజున అమలులోకి వచ్చిందని దీనినే మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు.భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని,దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అర్జున్, సత్య నారాయణరెడ్డి,జనార్ధన్ రెడ్డి,దోసడి రామచంద్ర రెడ్డి,దగ్గురాజు,మధుసూదన్ రెడ్డి,హనుమంత్ రెడ్డి, బుచ్చి రాములు,మేడ్చల్ సర్కిల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్,సీనియర్ నాయకులు నందరెడ్డి, రామన్నగారి శ్రీనివాస్ గౌడ్,కొండం ఆంజనేయులు, లవంగం శ్రీకాంత్,జాకట ప్రేమ్ దాస్,హేమలతరెడ్డి, చేరుకొమ్ము శ్రీనివాస్ గౌడ్,కానుకంటి వంశీ,గోపు నాగరాజు భరత్ గౌలికర్ మహేష్,రాగం అర్జున్, సర్వేశ్వర్ రెడ్డి,కేశవ్ బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మేడ్చల్,జనవరి26(సూర్య శ్రీరేఖ)**మేడ్చల్ సర్కిల్ పరిధిలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లూర్దు రత్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బంధ సుమన్ గారు హాజరయ్యారు.పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లూర్దు రత్న జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం జాతీయ గీతం ఆలపించి దేశభక్తి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు,నృత్యాలు,ప్రసంగాలు,నాటకాలు ప్రేక్షకులను అలరించాయి.చిన్నారులు దేశ నాయకుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం డాక్టర్ బంధ సుమన్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను, దేశానికి సేవ చేయాల్సిన బాధ్యతను విద్యార్థులకు వివరించారు.రాజ్యాంగం అందించిన హక్కులు స్వేచ్ఛ మానవాత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడు బాధ్యత అని అన్నారు.సమాజంలో ఐక్యత సోదర భావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని అన్నారు.భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని తెలిపారు. స్వతంత్రం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటారు.చివరగా విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు.

# ఖీమేడ్చల్ కెఎల్ఆర్ వెంచర్ లో జాతీయ పతాకం ఆవిష్కరణ



**మేడ్చల్,జనవరి (సూర్యరేఖ)**భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జీహెచ్ఎంసీ పరిధి కిష్టాపూర్-పూడూర్ డివిజన్ లోని కెఎల్ఆర్ వెంచర్ లోని మహేశ్వరి అపార్ట్ మెంట్ లో కాలనీ వాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహేశ్వరి అపార్ట్ మెంట్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యంగం అని,మన దేశానికి గణతంత్ర దేశంగా ప్రకటించిన రోజు ఈ రోజు అని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని గుర్తుంచుకొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ లు రవిందర్ రెడ్డి,రవిందర్ ముదిరాజ్,వైస్ ప్రెసిడెంట్ జగదీష్,మాజీ వైస్ ప్రెసిడెంట్ రమేష్,మేడ్చల్ జిల్లా బీఆర్టియు అధ్యక్షులు సంబు ప్రభాకర్,క్రిష్ణ మూర్తి పంతులు,సోమశేఖరరావు నరేందర్ రెడ్డి సాకేత్ మిశ్రా,డాక్టర్ శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## భీమారం గ్రామ పంచాయతీ కార్యాలయం,ఎంఆర్ఓ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**చెన్నూర్,జనవరి 26(సూర్యరేఖ)** భీమారం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం,ఎంఆర్ఓ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం భారత రాజ్యాంగ రూపకర్త డా.బీ.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ...భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిన హక్కులు, బాధ్యతలపై వివరించారు.ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.77వ గణతంత్ర దినోత్సవం దేశ ఐక్యత,సమగ్రత, సార్వభౌమత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ఈ వేడుకల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ అధికారులు ఎంఆర్ఓ కార్యాలయ అధికారులు సిబ్బంది,ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి,దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నిజాయితీతో పనిచేయాలని,గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

## భీమారం ఆర్కేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**చెన్నూర్,జనవరి26(సూర్యరేఖ)**
భీమారం గ్రామంలోని ఆర్కేపల్లి ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు అనంతరం భారత రాజ్యాంగ రూపకర్త డా.బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ...గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిందని,వాటిని కాపాడుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత అని పేర్కొన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ,నైతిక విలువలతో చదువుకుని దేశాభివృద్ధికి తోడ్పడే పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు,సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను మరింత ఆకట్టుకునేలా నిర్వహించారు. చిన్నారుల ప్రదర్శనలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ఐక్యత,సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్ణయించారు.

## రాజ్యాంగ హక్కులను గుర్తించి ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి కృషి చేయాలి..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి26 (సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ పరిధిలోని కేశవస్వామినగర్ లో మహాత్మా జ్యోతిరావు పూలే యువ మంచ్ ఆధ్వరంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహాత్మా జ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఎం.గురు చరణ్ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశ ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా గణతంత్ర దినోత్సవం నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సాయిగౌడ్, సందీప్ కాపు,శేఖర్,కరెంట్ సాయి కే.ఎం.అభిషేక్,బిరి మామ,బంటి, శ్రీహరి బిరి రోహన్ ప్రీత్,తదితరులు పాల్గొన్నారు..

## కొక్కొండ 1వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా..

వార్డ్ సభ్యుడు గోదా అరుణ్ యాదవ్



**ములుగు,జనవరి26(సూర్యరేఖ)**
ములుగు మండల పరిధిలోని కొక్కొండ గ్రామంలో మిషన్ భగీరథ పైప్లైన్ ధ్వంసమై స్థానిక 1వ వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక 1వ వార్డు సభ్యుడు గోదా అరుణ్ యాదవ్ వార్డు ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా తన సొంత ఖర్చుతో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సమస్య తీర్చుడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.మూడు రోజులగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో కొక్కొండ గ్రామం 1వ వార్డు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన వార్డు సభ్యుడు గోదా అరుణ్ యాదవ్ స్పందించి సోమవారం ఉదయం తన సొంత ఖర్చుతో వాటర్ ట్యాంకర్ ద్వారా ఇంటింటికి నీటి సరఫరా చేయించారు.ఈ సందర్భంగా గోదా అరుణ్ యాదవ్ మాట్లాడుతూ...వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.వార్డు పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొస్తే త్వరితగతిన సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాల,అంగన్వాడీ కేంద్రంలో జాతీయ జెండా ఎగురవేసి పలకలు,బుక్స్ బిస్కెట్లు పంపిణీ చేసిన కంది శ్రవణ్ కుమార్ రెడ్డి

**ఉప్పల్,జనవరి26(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ లో వివిధ ప్రాంతాల్లో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హబ్సిగూడ డివిజన్ ప్రభుత్వం పాఠశాలు,హబ్సిగూడ గాంధీ గిరిజన బస్తీ అంగన్వాడీ కేంద్రంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంగన్వాడీ పిల్లలకు పలకలు,బుక్స్ లు బిస్కెట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సుధాకర్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయకుమార్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా),ఏ. బ్లాక్ సెక్రటరీ



మురళీ కృష్ణ ముదిరాజ్, రాజునాయక్,హబ్సిగూడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్,డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న,ఎస్ సి. సెల్ సోలమన్ బాబు,హబ్సిగూడ రామాలయం



చైర్మెన్ చింతలబాబురావు,రాజునాయక్ శివ గిరిజన బస్తీ పెద్దలు,అంగన్వాడీ టీచర్ స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# కాసిపేట గురుకులంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బెల్లంపల్లి,జనవరి26(సూర్యరేఖ)** తెలంగాణ సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలోని కాసిపేట బాలుర గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాల లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పూటూరి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నో మహానుభావుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని వారి మేధోకృషితోనే భారత రాజ్యాంగం రూపుదిద్దుకుందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఎదగడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు.ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతుండగా,ప్రపంచ



దేశాల దృష్టి భారత్‌పై నిలిచిందన్నారు. వెనిజులా ఇరాన్, బంగ్లాదేశ్,పాకిస్తాన్ వంటి దేశాలు యుద్ధాలు ఆర్థిక సంక్షోభాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వ్యాఖ్యానించారు. వేడుకలలో భాగంగా పాఠశాల నుంచి పెద్దబూద గ్రామ పంచాయతీ పరిధిలోని మత్తమారిగూడెం గ్రామం





వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు పరేడ్ నిర్వహించగా,ప్రిన్సిపాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బహుమతులు సాధించిన బెల్లంపల్లి స్కైజిమ్ బాడీ బిల్డర్లు

**బెల్లంపల్లి,జనవరి26(సూర్యరేఖ)** ఆదిలాబాద్ జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నిర్వహణలో వెంకీస్ క్లాసిక్ టు జూనియర్, సీనియర్,మాస్టర్స్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో బెల్లంపల్లి స్కై జిమ్ కు చెందిన పలువురు విజేతలుగా నిలిచారు. ఆదివారం రాత్రి నస్పూర్ సి. ఈ.ఆర్ క్లబ్ వద్ద జరిగిన మిస్టర్ సిసిసి,మిస్టర్ మంచిర్యాల్,మెన్స్,జూనియర్ బాడీ బిల్డింగ్, మాస్టర్ బాడీ బిల్డింగ్,మెన్స్ సీనియర్ బాడీ బిల్డింగ్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఈ పోటీలలో బెల్లంపల్లి స్కై జిమ్ కు చెందిన జి.లక్ష్మణ్ 75 కిలోల విభాగంలో,జె. మొగిలి 80 కిలోల విభాగంలో,డి.ప్రశాంత్ 85 కిలోల విభాగంలో ప్రథమ స్థానాలు పొందారు. పి.కృష్ణ స్వామి మాస్టర్స్ విభాగంలో ప్రథమ స్థానం,55 కిలోల




విభాగంలో తృతీయ స్థానం సంపాదించాడు. ఎం. రోహిత్ 60 కిలోల విభాగంలో మూడవ స్థానం, జూనియర్స్ పోటీలలో నాలుగవ స్థానం సంపాదించాడు. మీర్జా హుమాయున్ జూనియర్స్ విభాగంలో ఐదవ స్థానం,ఎం.మహేష్ 50 కిలోల విభాగంలో 5వ స్థానం,కె.నగేష్ మాస్టర్స్ విభాగంలో ఐదవ స్థానం పొందినట్లు స్కైజిమ్ నిర్వాహకులు పి.సదానందం బాలకృష్ణ




చంద్రశేఖర్ తెలిపారు. బాడీ బిల్డింగ్ పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులను పలువురు సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

# రామంతపూర్ డివిజన్ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**

**ఉప్పల్,జనవరి26(సూర్యరేఖ)** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామంతపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...జనవరి 26వ తేదీ భారతదేశానికి అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజు అని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలన నుండి విముక్తిని గుర్తు చేసే స్వాతంత్ర్య దినోత్సవంతో పాటు,భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి దేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజుగా గణతంత్ర దినోత్సవం నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్,రేపు నరసింహ కుమారస్వామి, బాలకృష్ణ ఉప్పలయ్య నారాయణదాసు సురేష్, పడిగం నగేష్,కల్మకల లింగం మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అంబటి భాగ్యలక్ష్మి రాము వీణ బొడ్డుపల్లి ఆనంద్, దయాకర్ రెడ్డి పర్వతాలు సురేష్,మురళి,కాలనీ వాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## చల్మెడలో ఘనంగా రథోత్సవ కార్యక్రమం

**నిజాంపేట,జనవరి26 (సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ శ్రీతిరుమలస్వామి బ్రహ్మోత్సవాలు జాతరలో భాగంగా మూడవరోజు రథోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.



.శ్రీతిరుమల స్వామి దేవస్థానానికి గ్రామానికి చెందిన మామిడాల జ్యోతి గిర్మేయ,దంపతులు ఆలయానికి నూతన రథాన్ని అందించారని,వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ స్వామివారి అనుగ్రహం ఉండాలన్నారు. అలాగే శ్రీ తిరుమలస్వామి బ్రహ్మోత్సవాలలో గోవిందా నామస్మరణతో పురవీధుల గుండా తిరుగుతూ రథోత్సవ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు ఎవరైనా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి రవికుమార్,పురోహితులు వెంకటరామ్మోహన్ శర్మ, ఫణీంద్ర,ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామిరెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్,ఎల్లాగౌడ్,రాజిరెడ్డి,కాకి రాజయ్య,ఆకుల రాజు,భాగయ్య,తిరుపతి, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## నగరం గ్రామ అంగన్వాడీ హెల్పర్ కు ప్రశంసాపత్రం..



**నిజాంపేట,జనవరి26(సూర్యరేఖ)** మండల పరిధిలోని నగరం గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లో పని చేసే అంగన్వాడీ హెల్పర్ గౌరీ,కి ఉత్తమ సేవలు అందించినందుకు గాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీల సురేష్,గ్రామ కార్యదర్శి ఆరీఫ్ హుస్సేన్ అంగన్వాడీ టీచర్ గుగ్లోత్ స్వప్న,లు ఆమెను గ్రామస్థులు అభినందించారు

## తాహసిల్దార్ ను సన్మానించిన ఆలయ పాలకవర్గం..

**నిజాంపేట,జనవరి26 (సూర్యరేఖ )** మండల పరిధిలోని చల్మెడలో శ్రీతిరుమల స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూడవరోజు వేడుకల్లో భాగంగా



తహశీల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తహశీల్దార్ రమ్యశ్రీ,లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి వారిని శాలువాతో సన్మానించారు. ఉత్తర ద్వార ముఖం గల స్వామివారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని మండల ప్రజలపై స్వామి అనుగ్రహం ఉండాలని తహశీల్దార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రీతి,డైరెక్టర్లు బాజా రమేష్, ఎల్లాగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు..

**పాల్గొన్న జిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ గుడి మధుసూదన్ రెడ్డి**

**ఉప్పల్,జనవరి26(సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ చిలకనగర్ చౌరస్తా వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్,



బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి,అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు జనరల్ సెక్రెటరీ దశరథ్ తిరుపతి శ్రీనివాస్ శంకర్ రెడ్డి, ఆంజనేయులు ఎస్,కే.నర్సింగ్ రావు మహేష్ మల్లికార్జున్ రామచందర్, సజాత్, రాజేష్,రాకేష్ వినయ్ ఖలీల్ మస్తాన్ వెంకట్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలకు వాటర్ ఫిల్టర్,సౌండ్ బాక్స్ అందజేత..

**నిజాంపేట,జనవరి26 (సూర్యరేఖ)** మండల పరిధిలోని నగరం గ్రామంలో సోమవారం గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ



కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలతో పాటలతో అలరించడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ సుశీల,పాఠశాలకు సౌండ్ బాక్స్,ఆర్వో వాటర్ ఫిల్టర్ పాఠశాలకు అందించడం జరిగింది. అలాగే ఉపసర్పంచ్ గూగులోత్ నాజామ్ పాఠశాలకు ఆరు కుర్చీలను అందించి ఐదవ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ. 1011,రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ. 511 నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరిఫ్ హుస్సేన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గజ్జల ఉమారాణి, ఉపాధ్యాయులు వెంకటేష్, కల్పన,స్రవంతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 27 జనవరి 2026

# ఉప్పల్ భారత యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కేకే స్వరసూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి,యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**ఉప్పల్,జనవరి26(సూర్యరేఖ)** ఉప్పల్ భారత యువజన సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం గాంధీ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం కన్వీనర్ దుబ్బా నర్సింహారెడ్డి చేతుల మీదుగా జరిగింది.కార్యక్రమ ఇంచార్జ్ అధ్యక్షులు బజార్ అర్జున్ గౌడ్,కన్వీనర్ మేకల శివరెడ్డి,కార్యవర్గ సభ్యులు నిర్వహించారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరం కేకే స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో సంఘం ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో ఉప్పల్ గ్రామ పెద్దలు సల్ల రాజిరెడ్డి,గుమ్మడిల్లి నారాయణ కందికంటి అశోక్ కుమార్,బొమ్మగోని దాస్ గౌడ్, బజార్ జగన్నాథ్ గౌడ్,సల్ల వీరారెడ్డి,బజార్



మురళీకృష్ణ బిక్కు మల్ల అంజయ్య,ఏసూరి యాదగిరి రావుల శ్రీనివాస్ బిక్కుమల్ల రమేష్,పిల్లి నాగరాజ్ ఆకుల మహేందర్,చింతల నరసింహారెడ్డి బజార్ హరికృష్ణ,లింగాల యలేష్ సోమసాని చందు, పోచి,కురుమ ఐలేష్,గ్రామ పెద్దలు ,పుర ప్రముఖులు, వివిధ పార్టీ రాజకీయ నాయకులు,సంఘం యువతీ యువకులు పెద్ద



సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







**నిజాంపేట,జనవరి26(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రాజేష్,జాతీయ జెండా ఆవిష్కరించారు.రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,తాహసిల్దార్ కార్యాలయం వద్ద తాహసిల్దార్ శ్రీనివాస్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ నరేందర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రాజిరెడ్డి సొసైటీ కార్యాలయం వద్ద సొసైటీ సీఈఓశోబారాణి,విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద విద్యుత్ ఏఈ గణేష్,కాంగ్రెస్ కార్యాలయం వద్ద మండల వెల్దుర్తి అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,జిట్టి మారుతి మహిళాసమైక్య భవనం వద్ద ఏపీఎం అశోక్,ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిజాంపేట మండల గ్రామ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో ప్రజలంతా శాంతియుత వాతావరణం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో,ఆర్ ఐప్రీతి హెడ్ కానిస్టేబులు పరశురాములుగౌడ్ సుధాకర్ సునీత సీనియర్ అసిస్టెంట్ రమేష్ వినయ్,ఏఈవో రమ్య,కార్యదర్శి నర్సింలు నసీరుద్దీన్,పంజా మహేందర్,వై. వెంకటేశం కొమ్మాట సత్యనారాయణ,లైన్మెన్ రమేష్ సంజీవ్ స్వామిగౌడ్, సురేష్ రాజిరెడ్డి సుధాకర్ సామల మహేష్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ డివిజన్ లో వివిధ ప్రాంతాల్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఎగరవేసిన మహమ్మద్ రఫీక్

**ఉప్పల్,జనవరి26(సూర్యరేఖ)** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రామంతపూర్ లో ఘనంగా జరిగాయి.రామంతపూర్ పబ్లిక్ స్కూల్ వద్ద మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.రామంతాపూర్ డివిజన్ గాంధీనగర్,ఇంద్రానగర్ మెట్ల గల్లి,రామంతపూర్ డిమార్ట్,సత్యనారాయణ స్వామి టెంపుల్ గల్లీ,ఓల్డ్ రామంతపూర్,ఖాజాగూడ,యాదయ్య హోటల్ చౌరస్తా,శ్రీరామకాలనీలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రామంతపూర్ డివిజన్ కాం



గ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్ర మంలో పీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫీక్, మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్నామ్ రాజ్ రెడ్డి, గంగాపుత్ర భాస్కర్ పూస సత్తయ్య, ఆదినారాయణగౌడ్,అంగల సందీప్, రామంత పూర్ డివిజన్



మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి, గాయత్రిగౌడ్,మొగిలి లింగం, లఘుసాని శ్రీనివాస్ గౌడ్,నరసింహ,సిద్ధి రాములు పొగాకు వెంకటేష్,పబ్బు గంగాధర్, మమ్మద్ షకీల్,మమ్మద్ నయీమ్,తోట శంకర్, స్వామి సూరి,ఐకాన్ మధు కుమార్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు పట్టం లభించి ఉత్తమ అధికారిగా అవార్డ్ అందుకున్న రాథోడ్ గణపతి

**మందమర్రి,జనవరి 26(సూర్యరేఖ)** మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విదులు నిర్వహిస్తున్న రాథోడ్ గణపతి సమర్ధవంతమైన సేవలు అందించినందుకు గాను ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. ఆయన ప్రతిభను ప్రభుత్వం గుర్తించడంతో పట్టం లభించింది. జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 86 మంది అధికారులను, ఉద్యోగులను గుర్తించి సోమవారం జిల్లా కేంద్రంలోని



కలెక్టరేట్ లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.మండల వ్యాప్తంగా సమస్యలను తమదైన శైలిలో సామరస్యంగా పరిష్కరించడంలోను,విధి నిర్వహణలో అంకితభావంతో వ్యవహరించిన మందమర్రి మండల రెవెన్యూ అధికారి రాథోడ్ గణపతికి ప్రభుత్వం నుండి అరుదైన గుర్తింపు లభించింది.ఈ మేరకు ఉత్తమ అధికారిగా ఎంపికైన ఆయనకు కరద్వానాల మధ్య జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, అవార్డ్ అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ అవార్డ్ అందుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను మండల తహసీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ, కార్యాలయం అధికారులు,సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలతో ముంచెత్తారు.

## సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ.1.85 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

**ఖమ్మం,జనవరి26 (సూర్యరేఖ)** సత్తుపల్లి పట్టణం మున్సిపాలిటీలో సోమవారం రూ. 1.85 కోట్లతో సీసీ రోడ్ల పనులకు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి



దయానంద్ అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.సత్తుపల్లి పట్టణం 13వ వార్డు జవహర్ నగర్ కాలనీలో రూ.1కోటి నిధులతో పూర్తయిన సీసీ రోడ్లను ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,తో కలిసి ప్రారంభించారు.అనంతరం సత్తుపల్లి పట్టణం,జవహర్ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఇంద్రమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొమ్మేపల్లికాలనీ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటిల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కొమ్మేపల్లి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రజలు, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ప్లేట్స్ గ్లాసులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్..



**నిజాంపేట,జనవరి26(సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా యుపిఎస్ ఉన్నత పాఠశాల గ్రామ సర్పంచ్ మంగిలిపల్లి మంజులరమేష్,7వ వార్డుమెంబర్ ఆబోతు ముత్యాలు ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు సుమారు 60 మందికి ప్లేట్లు గ్లాసులు బహుమతిగా అందజేయడం జరిగింది.రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని అందజేసిన నక్క మల్లికార్జున్



**మేడ్చల్,జనవరి26(సూర్యరేఖ)** జిహెచ్ఎంసీ పూడూరు-కిష్టాపూర్ డివిజన్ పరిధి పూడూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రం విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నక్కమల్లికార్జున్ పరీక్షల సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్,ఎగ్జామ్ ప్యాడ్స్,కామ్ బాక్స్ లు పెన్సిల్స్,పెన్నులు,స్లేట్లు పంపిణీ చేసినట్లుగా తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఈ పరీక్షల సామాగ్రిని ఉపయోగించుకొని పరీక్షల్లో మంచి మార్కులు సాధించి,మంచి ర్యాంక్ ను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుమార్ యాదవ్, జీ.అనంత్ రెడ్డి,సాయి కుమార్,సోమేష్ ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జీవన్ సింగ్ జెండా ఆవిష్కరణ..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి26 (సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ లోని అశోక్ విహార్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ హాజరై భరతమాత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ పార్క్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జాంగిర్ సాగర్,దిలీప్ యాదవ్,లక్ష్మణ్ రెడ్డి,ముదిగొండ నర్సింగ్, అంబటి సంతోష్,రామ్ కరచర్ల,దాసరి మధుసూదన్, సోమాచారి, సూరజ్,అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీతిరుమల స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బంధువులు..



**నిజాంపేట,జనవరి26(సూర్యరేఖ)** మండల పరిధి లోని చల్మెడ శ్రీతిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు జాతరలో భాగంగా మూడవరోజు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ బంధువులు తిరుమలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో భాను ప్రసాద్, శ్రీకాంత్,నరేష్ గౌడ్, నవీన్ గౌడ్,గుర్రం కృష్ణగౌడ్,చంద్రకాంత్ గౌడ్, పాల్గొన్నారు.

## సిరూర్ గ్రామపంచాయతీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**అందోల్,జనవరి26(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సిరూర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు 77వ ఘనతంత్ర వేడుకలు గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్, ఘనంగా నిర్వహించారు.జాతీయ జెండా ఎగురవేసి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు వివిధ రకాల ఆట వస్తువులను బహుమతులుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారుతి,ఉపసర్పంచ్ శివకుమార్,వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు,భారీగా హాజరై జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది.

## పైతరలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**కౌల్చారం,జనవరి26(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కౌల్చారం మండలంలోని పైతర గ్రామపంచాయతీ ఆవరణలో నూతన సర్పంచ్, కౌల్చారం మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజరెడ్డి పైతర గ్రామంలో జాతీయ జెండాను ఎగరవేశారు.అనంతరం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఆవరణలో సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి, పైతర గ్రామ ఉపసర్పంచ్ సుధాకర్,గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు,ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదర్ గూడ లక్ష్మీరామ్ హరన్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**చింతకుంట పార్కు మురిగినీటికి శాశ్వత పరిష్కారం.. వాటర్ బోర్డు డీజీఎం**

**రాజేంద్రనగర్,జనవరి26(సూర్యరేఖ)** హైదర్ గూడ డివిజన్ లక్ష్మీరామ్ హరన్,చింతకుంట పార్కులో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మెట్రో వాటర్ బోర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఖాజా జవహర్ అలీ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. చింతకుంట పార్కులో మురుగనీటి సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం చేస్తామని మెట్రో వాటర్ బోర్డ్ డీజీఎం కాజా జోహార్ అలీ హామీ



ఇచ్చారు. మీద ప్రాంతాల్ని వస్తున్న మురుగునీటిని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటకు పంపించడానికి సర్వే చేస్తున్నామన్నారు. మురికి నీటి వ్యవస్థను మెరుగుపరచడంలో నీటి



సరఫరాను మరింత పటిష్ట పరచడానికి ప్రజల సహకారం అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీరాం హరన్ అసోసియేషన్ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్,జనవరి26(సూర్యరేఖ)** విద్యతోనే ఎవరైనా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడు కష్టపడి ఇష్టంతో చదివితే భవిష్యత్తులో ఉన్నతంగా జీవించవచ్చున్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని చేరుకునేందుకు చదవాలని కోరారు. రామంతాపూర్‌లోని శారదనగర్‌లో జన భారతి విద్య పురస్కర్(మధు ట్యూషన్ పాయింట్)లో ప్రతిభ కలిగిన విద్యార్థులకు నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ



బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి,తత్వ అకాడమీ ఫౌండర్ విక్రమ్ దాచేపల్లి,జూవినీలే వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.మైథిలి భీమ్,విద్యారణ్య స్కూల్ కరస్పాండెంట్ ఉపేందర్ తో కలిసి కుశాల్‌చంద్ర, లాస్యప్రియాలకు నగదు




బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తౌఫీక్,రఫీక్, వల్లపు శ్రీకాంత్ యాదవ్,గరిక సుధాకర్,బుక్క సురేష్,శ్రీధర్,భాస్కర్,జంగయ్య శంకర్,చింటు, సతీష్ గౌడ్,కిరణ్ అశోక్ నాగమల్లయ్య,చోటు, రామకృష్ణ,షకీల్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

**నస్పూర్,జనవరి26(సూర్యరేఖ)** నస్పూర్ మండలం శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ 77వ గణతంత్ర వేడుకలను,సోమవారం జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది,సింగరేణి ఉన్నత పాఠశాల ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది,శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థుల గౌరవ వందనం,స్వీకరించిన అనంతరం జనరల్ మేనేజర్ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించినారు. సాంస్కృతిక నృత్య ప్రదర్శనలో మొదటగా చేసిన శ్రీ శార్వాణి నృత్య



ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ...బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతలో సంస్థ నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తుందని,అలాగే రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడంలో ముందు ఉంటుందని తెలియ జేశారు. 2025 సంవత్సరానికి ,శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్తమ ఉద్యోగులు,ఉత్తమ అధికారులుగా అన్ని గనుల, విభాగాల నుండి గుర్తించి,వారికి ప్రశంసా పత్ర



ము బహుమతి,ఇస్తూ శలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం ఎన్.సత్యనారాయణ, సేవా అధ్యక్షురాలు ఉమరాణి, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే.వెంకటేశ్వరరెడ్డి ఏరియా ఇంజనీర్ టి రమణరావు వివిధ విభాగాల అధికారులు అన్ని గనుల మేనేజర్లు,సంక్షేమ అధికారులు యూనియన్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,జనవరి26 (సూర్యరేఖ)** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, డి.సి.పి.ఎ.భాస్కర్,జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,లతో కలిసి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని వివరించారు. అనంతరం ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్,తో కలిసి కులాంతర వివాహ పథకం కింద ఒక్కొక్క జంటకు రూ.2.50 లక్షల చొప్పున 3 సంవత్సరాల పాటు ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్లను 5 జంటలకు అందజేశారు. వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 9మంది అర్హులైన రైతులకు రాయితీపై పవర్ క్నాప్సాక్ స్ప్రేయర్లు,రోటవేటర్లు, పవర్ టిల్లర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు, యువత,విద్యార్థినీ,విద్యార్థులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**జనసేన పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**కామారెడ్డి,జనవరి26 (సూర్యరేఖ)** నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. నిజామాబాద్ నగరంలోని వివిధ వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు జనసేన పార్టీ నిజామాబాద్ ఇన్చార్జి గుండా సంతోష్ నేత ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గుండా సంతోష్ మాట్లాడుతూ...నిజామాబాద్ నగరంలో మెజార్టీ స్థానాలు గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జనసేన పార్టీ అధినేత కూడా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పై ప్రత్యేక దృష్టి పెట్టారు దీంతో జనసైనికులు ప్రతిరోజు ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. బోధన్ నిజామాబాద్ కామారెడ్డి మున్సిపాలిటీలో మెజార్టీ స్థానాలు గెలిచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి కానుక ఇస్తామని ఆయన అన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మున్సిపల్ కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ ప్రతిరోజు జనసేన నాయకులతో మాట్లాడుతూ...ప్రజల్లోకి ఎలా వెళ్లాలి ప్రజా సమస్యలపై ఎలా మాట్లాడాలి అని జనసైనికులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఈసారి ఎలాగైనా మెజార్టీ స్థానాలు గెలిచి జనసేన జెండా తెలంగాణపై ఎగరాలని కార్యకర్తలు కృషి చేస్తున్నారు. దీనికి తోడు అధిష్టానం ప్రతి రోజు దిశా నిర్దేశం చేస్తున్నారు. పార్టీలో చేరిక కార్యక్రమంలో శ్రీను,రాజు,ప్రవీణ్,నవీన్,సురేష్ తోపాటు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతరలో తప్పిపోయిన చిన్నారిని అప్పగించిన పోలీసులు..



నిజాంపేట,జనవరి26 (సూర్యరేఖ) మండలం చల్మెడ శ్రీతిరుమల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జాతరలో బీబీపేట గ్రామానికి చెందిన లక్ష్మి తప్పిపోయింది. ఆమె కొడుకు బాలయ్య ఫిర్యాదు మేరకు మహిళా పోలీసులు వెతికి పట్టుకుని అప్పగించారు. అలాగే మరో చిన్నారి తప్పిపోవడంతో పోలీసులు చిన్నారి జాతరలో వెతికి వారి కుటుంబ సభ్యులకు చిన్నారిని అందించారు. జాతరలో ఎవరైనా తప్పిపోతే పోలీస్ శాఖకు తెలియజేయాలని స్థానిక ఎస్ఐ రాజేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పరశు రాముల గౌడ్,సునీత,ఆలయ పాలకవర్గ తదితరులు పాల్గొన్నారు.

## తుక్కాపూర్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేసిన సర్పంచ్,ఉపసర్పంచ్,**



**కొల్చారం,జనవరి26(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు జాతీయ పథకాన్ని ఎగరవేశారు. అనంతరం విద్యార్థినీ,విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, గ్రామ ఉపసర్పంచ్ ఆరె రవీందర్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ఉపసర్పంచ్ ఆరె.రవీందర్ తన సొంత ఖర్చుతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు వార్డ్ సభ్యులు,చంద్రకళ,గంగయ్య, సుధాకర్ మమత,నవీన్,గ్రామయువకులు, పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బీఆర్ఎస్ నేత నేర్ధం భాస్కర్ గౌడ్



**ఉప్పల్,జనవరి26(సూర్యరేఖ)** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ మండే మార్కెట్, అంగన్వాడి సెంటర్,లో ఉద్యమకారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఉప్పల్ నియోజకవర్గం బీసీ జేఏసీ నాయకులు నేర్ధం భాస్కర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగం దేశ పౌరులందరికీ సమాన హక్కులు స్వేచ్ఛలు కల్పించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు యాదగిరి,రవీందర్,లక్ష్మణ్,చారి,రెడ్డి, పెయింటర్ అసోసియేషన్ అధ్యక్షులు డేవిడ్,జోషి, రాము,అంగన్వాడి సెంటర్ అనురాధ,బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల 17వ వార్డు నుండి అవకాశం ఇవ్వండి..

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు,న్యాయవాది ఎరుకల శంకరయ్య**



**చేవెళ్ల,జనవరి26(సూర్యరేఖ)** రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో చేవెళ్ల మున్సిపాలిటీ 17వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు న్యాయవాది ఎరుకల శంకరయ్య కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో పాటు చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరారు. 17వ వార్డులోని తన నివాసంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...గత 68 సంవత్సరాలుగా తన తాత భీమయ్య తండ్రి విఠలయ్యతో పాటు తాను కాంగ్రెస్ పార్టీకి పనిచేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి 68 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం చేవెళ్ల మున్సిపాలిటీగా అభివృద్ధి చెందడం 17వ వార్డు రిజర్వేషన్ లో ఎస్టీ రిజర్వ్ కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎస్టీ వార్డు అయినా 17వ వార్డు నుండి తనకు అవకాశం ఇస్తే అందరి సహకారంతో ఘనవిజయం సాధించనున్నట్టు తెలిపారు. 17వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ జెండాను రెప రెపలడిస్తానన్నారు. తనకు అధిష్టానంతో పాటు చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రస్తుతం తాను 17వ వార్డులో పోటీ చేసేందుకు తగు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. 17వ వార్డు పరిధిలోని అన్ని వర్గాల ప్రజల మద్దతు తనకు ఉందన్నారు. ఇప్పటికే వార్డు ప్రజలను కలుస్తూ వారి సమస్యల సాధన కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. అధిష్టానంతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా ఆశీర్వదిస్తే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తానని తెలిపారు.

## గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్




**రాజేంద్రనగర్,జనవరి26(సూర్యరేఖ)** బండ్లగూడ జాగీర్ లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్,తో కలిసి మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పలు కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు స్కూల్ విద్యార్థులు నదీం రాజు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు..






**రాజేంద్రనగర్,జనవరి26 (సూర్యరేఖ)** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో కమిషనర్ అనురాగ్ జయంతి పాల్గొని పతాక ఆవిష్కరణ నిర్వహించారు.అందులో భాగంగా 325 మహిళా సంఘాలకు గాను రూ.31.38 కోట్ల లింకేజీ రుణాల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్, అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్లు, డీపీఓలు,సీవోలు,మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో గణతంత్ర వేడుకలు..



**రాజేంద్రనగర్,జనవరి26(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో రాజేంద్రనగర్ డివిజన్లోని అంబేద్కర్ చౌరస్తాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు జాతీయ పథకాన్ని ఎగురవేశారు.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను రాజేంద్రనగర్ నియోజకవర్గం దళిత సంఘాల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు గుడిసె యాదయ్య,బిజెపి గోషామహల్ గోల్కొండ ఇంచార్జ్ శ్రీధర్,నేషనల్ అంబేద్కర్ సేన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,పంబాల రాజు,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొడుగు సంజీవ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కాసారం శంకరరావు మాదిగ,బీఆర్ఎస్ నాయకులు వీర్లపల్లి నవీన్,ఉద్యోగ సంఘాల నాయకులు జిల్లాల సురేష్,కనకమామిడి ప్రవీణ్,ఎస్ పెంటయ్య,వేణు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క జాతర బస్సు ప్రారంభం



**బెల్లంపల్లి,జనవరి26 (సూర్యరేఖ)** బెల్లంపల్లి కొత్త బస్టాండ్ లో భక్తుల కోసం ఏర్పాటు చేసిన బస్ సర్వీసులను సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,సబ్ కలెక్టర్ మనోజ్ ప్రారంభించారు. బస్టాండ్లో సమ్మక భక్తుల కోసం తాగునీటి సదుపాయాన్ని కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడారు. సమ్మక్క జాతర కోసం వెళ్లే భక్తులకోసం బెల్లంపల్లి కొత్త బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సు సదుపాయాన్ని కల్పించామన్నారు.ఈ అవకాశాన్ని ప్రయాణికులు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి, పీసీసీ సభ్యుడు తిరుమల చిలుముల శంకర్, పట్టణ అధ్యక్షుడు మల్లయ్య,మాజీ కౌన్సిలర్ రోడ్డ శారద ఆసిఫాద్ డిపో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల మౌలిక వసుతులు కల్పన మన సామాజిక బాధ్యత..

సర్పంచ్ రాచబంటి కృష్ణా



**ఖమ్మం,జనవరి26(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలో మర్లపాడు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద,మధ్య తరగతి విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పించడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని గ్రామ సర్పంచ్ రాచబంటి కృష్ణా పిలుపునిచ్చారు.పాఠశాలలో చదువుతున్న సుమారు 70 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ ను రాచబంటి ముత్తారావు సహకారంతో విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలుఆర్ ముత్తరావు ఉపసర్పంచ్ జె.సీతారామారావు ప్రధానోపాధ్యాయులు బి.సోమ్లా నాయక్ ఉపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వరావు కె.హరిబాబు జి.గూట్య,ఏ. పుల్లయ్య ఎం.అనూష, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత



**రాజేంద్రనగర్,జనవరి26(సూర్యరేఖ)** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదర్ గూడ గాంధీ విగ్రహం వద్ద అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత జెండా ఆవిష్కరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు సుభాష్ రెడ్డి,మ్యాడం రామేశ్వరరావు కొమరయ్య మల్లారెడ్డి శేఖర్ రెడ్డి,రమేష్,సుధాకర్ రెడ్డి,కాడెం సుధాకర్ మహేందర్ విజయ్,విద్యాసాగర్,సోమారం రవీందర్,హైదర్‌గూడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జనవరి26 (సూర్యరే ఖ)** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వా మ్య దేశంగా భారత్ వర్ధిల్లడం వెనుక ఎందరో మహానుభా వుల త్యాగాలు,మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ రచించిన గొప్ప రాజ్యాంగం ఉందని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి,గౌరవ వందనం సమర్పించారు.అనంతరం కార్యకర్తలు ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.దేశ పౌరులందరికీ ఈ సందర్భంగా ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని,భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.జెండా ఆవిష్కరణ అనంతరం పండ్లు పంపిణీ చేశారు.

## గణతంత్ర వేడుకల్లోపాల్గొన్న పోరెడ్డి ధర్మారెడ్డి



**రాజేంద్రనగర్, జనవరి26 (సూర్యరేఖ)**దేశ స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం రాజ్యాంగ విలువల ను కాపాడుకోవ డం ప్రతి పౌరుడి బాధ్యత అని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఉప్పర్ పల్లి 182 పిల్లర్ నెంబర్ సమీపంలో పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి,భారత రాజ్యాంగ నిర్మాతలకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ అభివృద్ధి ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్,కే.గిరిబాబు రవీందర్ మహమ్మద్ ఇద్రిస్,అశ్వక్, ఆదిత్య రాజు గౌడ్,ఉదయ్ కిరణ్ రెడ్డి,శరత్ గౌడ్,శ్రావణ్ కుమార్,అకిరా నందన్,రమేష్,జగదీష్, అశోక్, అనుదీప్,వెంకట్, దినేష్,షకీల్ తదితరులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## నల్లంపల్లి అంగన్వాడి, కోపరేటివ్ బ్యాంక్ ఆవరణలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు..



**అందోల్,జనవరి26(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు.ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మదన్ గోపాల్,అంగన్వాడీ కేంద్రం అంగన్వాడీ టీచర్ స్వప్న,మంజుల మాట్లాడుతూ...భారత రజ్యాంగం అమలులోకి వచ్చినరోజును అలాగే సర్వభౌమ అధికారాలు కలిగిన రోజును గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం సొసైటీ బ్యాంక్,అంగన్వాడీ కేంద్రం,ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ర్యాలీ నిర్వహించి జెండా ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు మైబు జానీ, ప్రధానోపాధ్యాయులు మదన్ గోపాల్, ఉపాధ్యాయులు కృష్ణ,పంచాయతీ కార్యదర్శి అశోక్ రెడ్డి,అంగన్వాడీ టీచర్స్ స్వప్న,మంజుల,ఆశవర్కర్ లలిత,గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## కల్లూరు మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు..



**ఖమ్మం,జనవరి26(సూర్యరేఖ)** కల్లూరు మండలంలో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని,సబ్ కలెక్టర్ కార్యాలయం,ఎంఆర్ఓ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయం,పోలీస్ స్టేషన్లో, గణతంత్ర దినోత్సవం సందర్భం గా జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, అజయ్ యాదవ్, తహసిల్దార్ పులి సాంబశివుడు ఎంపీడీవో చంద్రశేఖర్,మున్సిపల్ కమిషనర్ కల్లూరు ఎస్సై జి. హరిత,అలానే మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పోట్రూ శ్రీనివాసరావు పాలకమండలి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ సెక్రెటరీ సైదులు మండల పరిధి చంద్రుపట్ల గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ కాటశీనేని విజయలక్ష్మి పాలకమండలి,గ్రామ సెక్రెటరీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మున్సిపాలిటీ ఉత్తమ మేనేజర్‌గా నాగేశ్వరరావు



**ఖమ్మం,జనవరి26(సూర్య రేఖ)** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం పేరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా కల్లూరు మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు ఉత్తమ మేనేజర్‌గా ప్రశస్తి పొందారు. ప్రశాంసాపత్రం ప్రదానం సందర్భంగా మాట్లాడిన కలెక్టర్ అనుదీప్ మున్సిపల్ పరిపాలనలో ఉన్నత ప్రదర్శన ప్రజల సంక్షేమానికి కీలకమని, అందరూ ఇలాంటి కృషి చేయాలని పిలుపునిచ్చారు.నా సేవలను గుర్తించి ప్రశస్తి అందించడం సంతోషకరమని నాగేశ్వరరావు పేర్కొన్నారు.మండల అధికారులు మున్సిపాలిటీ సిబ్బంది అభినందాలు తెలిపారు.

## పద్మశాలి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**నస్పూర్,జనవరి26(సూర్యరేఖ)** మంచిర్యాల కార్పొరేషన్ లోని లక్ష్మీగణపతి శివ మార్కండేయ దుర్గామాత దేవాలయంలో పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నస్పూర్ మండల పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలగాని బొడ్డయ్య జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు సిరిపురం రామన్న,పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవసాని నాగరాజు,మెండ వెంకన్న,కొండా శ్రీనివాస్,కుందారపు రమేష్,తౌటం మల్లేష్,సబ్బని భాస్కర్,కుందారపు రాములు, క్యాతం రాజేష్,కుసుమ శంకర్,సూరం శ్రీనివాస్, సట్కూరి రవీందర్,కోడూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జలాల్పూర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**కొల్చారం,జనవరి 26(సూర్యరేఖ)** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్పూర్,వెంకటాపూర్ గ్రామాలలో ఘనంగా పండగ వాతావరణంలో నూతన సర్పంచులు దేవి సింగ్ సుజాత,ఉపసర్పంచ్ వెంకటనరసింహులు వార్డు సభ్యులు ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.అనంతరం ఎంపీపీ ఎస్ హెచ్ఎం ప్రవీణ్,ఉపాధ్యాయురాలు యశోద, ఈతరం యువజన సంఘం అధ్యక్షులు వడ్ల గణేష్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్స్ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.

# కల్లూరు మున్సిపాలిటీకి మహాదశ

**ఎమ్మెల్యేకి అభినందించిన కల్లూరు మునిసిపల్ ప్రజలు**

**ఖమ్మం,జనవరి26(సూర్యరేఖ)**కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికై సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘమయ దయానంద్ ఆధ్వర్యంలో సెంటర్ లైటింగ్,డ్రైనేజీకై రూ3.23కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే పెళ్లిరోజు సందర్భంగా,శ్రీశ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ధారా రంగ ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భాగం నీరాజ ప్రభాకర్ చౌదరి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా,పసుమర్తి చందర్ రావు



లక్కినేని కృష్ణ, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి మున్సిపాలిటీ కమిసనర్ దుర్గారెడ్డి,పట్టణ కమిటీ అధ్యక్షులు ఉస్మాన్,కప్పల బంధం 1వార్డు ఆశావాది హానివిరెడ్డి, పుల్లయ్య,బంజర్ వార్డు సభ్యులు ఆశావాదులు,10 వార్డు సభ్యులు పెద్ద బోయిన నరస,హనుమతండా మున్సిపాలిటీ



ఆశావాదులు బానోత్ హోథిరాం, ధరావత్ మోహన్ నాయక్,భూక్యా శివకుమార్ నాయక్,ఖాన్ ఖాన్ పేట ఆశావాది భరోతు వెంకట రామకృష్ణ ఆశావాది ఎస్కే మైబు,మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,అభిమానులు,తరితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న బీజేపీ ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగి రవికుమార్

**రాజేంద్రనగర్,జనవరి26(సూర్యరేఖ)** గణతంత్ర వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని బీజేపీ ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగి రవికుమార్ అన్నారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మైలార్ దేవ్ పల్లి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలను డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా సూరెడ్డి వినయ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన దేశ స్వాతంత్ర్యానికి ప్రాణాలు అర్పించిన మహానుభావులైన స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అడికే మహేందర్, బల్ల శ్రీనివాస్ యాదవ్,వల్లూరి శ్రీనివాస్,గూడూరి



అంజి,దేకొండ వేణు కుమార్,డి సుధాకర్,వినయ్ రెడ్డి,డి చరణ్,వి.నిఖిల్,మహేష్ కుమార్,నరసమ్మ గౌడ్,కార్యకర్తలు వేడుకలను విజయవంతం చేశారు. డా మున్సిపాలిటీ ఆశావాదులు బానోత్ హోథిరాం, ధరావత్ మోహన్ నాయక్,భూక్యా శివకుమార్ నాయక్,ఖాన్ ఖాన్ పేట ఆశావాది



భరోతు వెంకట రామకృష్ణ,ఆశావాది ఎస్కే మైబు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు,తరితరులు పాల్గొన్నారు.

## కుమ్మరిపెల్లిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**గాజెంగి రాజేశం పాఠశాలకు ప్రింటర్ వితరణ**



**రాయికల్,జనవరి26(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపెల్లిలో 77వ గణతంత్ర దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రధాన కూడలి అయిన బొమ్మ వద్ద గ్రామపంచాయతీ ముందు సర్పంచ్ గుమ్మడి సంతోష్ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ సందర్భంగా కుమ్మరిపల్లె గ్రామ వాస్తవ్యులు,ప్రభుత్వ ఉపాధ్యాయులు గాజెంగి రాజేశం ప్రింటర్ ను గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉపసర్పంచ్ కొడిమ్యాల శేఖర్ విడిసి సభ్యుల చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ బొప్పారపు మానసకి అందించటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్,వార్డు మెంబర్లు ఇద్దం నవీన్ రెడ్డి,ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పాల్గొన్న సోమ శ్రీనివాస్ గుప్త**

**రాజేంద్రనగర్,జనవరి26(సూర్యరేఖ)** గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్‌లో నిర్వహించిన వేడుకల్లో మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్త పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగన్,వెంకట్రమణగుప్తా,కేఎస్ రెడ్డి,సురేష్,శ్రీరామ్ విజయకుమార్ గుప్తా,లింగం తదితరులు పాల్గొన్నారు.అంతేకాకుండా శ్రీవాసవి ఆర్యవైశ్య యువజన సంఘం కాటేదాన్ లో సంఘం ప్రెసిడెంట్ గుడిపల్లి శేఖర్ గుప్తా,మాజీ ప్రెసిడెంట్లు సోమ శ్రీనివాస్ గుప్తా,అర్థం లక్ష్మయ్య



గుప్తా,పానుగంటి శేఖర్ గుప్తా,వెంకట్రమణ గుప్తా,ఓరుగంటి భద్రయ్య గుప్తా,సరాబు అనంతం గుప్తా,వనమాల సురేష్ గుప్తా,సీ.సతీష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# బిఎంఎస్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భారీగా బిఎంఎస్ యూనియన్ లో చేరికలు**



**శ్రీరాంపూర్,జనవరి 26(సూర్యరేఖ)** బిఎంఎస్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శ్రీరాంపూర్ ఏరియాలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు బిఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షులు నాతాడి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సుధీర్ఘ చరిత్ర కలిగిన భారత రాజ్యాంగం అమలు 1950 జనవరి 26నుండి మనం గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్నామని గణతంత్ర దినోత్సవం వేడుకలు సింగరేణి కార్మికులు కన్నుల పండుగగా జరుపుకుంటున్నారని హక్కులతో పాటు బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తద్వారా సంస్థ అభివృద్ధికి దేశ ప్రగతి నెరవేరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాలలో బొంపల్లి రమేష్ జాయింట్ సెక్రెటరీ బోయిన మల్లయ్య,జాయింట్ సెక్రెటరీ రాజారామ్ కిరణ్ కుమార్,జాయింట్ సెక్రెటరీ కాంపల్లి తిరుపతి, కొమ్మబాపు,రాజేశం,నాగార్జున నాయక్,బొమ్మ కంటి కిషన్, కుంట రాజు,కుమ్మరి చంద్రశేఖర్, చల్ల శ్రీనివాస్, శేఖర్ యాదవ్,నాయకులు చల్ల ప్రశాంత్,బుర్ర అరుణ్ గౌడ్,సామల కిషోర్ కుమార్,చవాన్ కరణ్ దాస్,బోడకుంట శ్రీధర్,నీరటీ సురేష్,భీమిరీ విజయ, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## రాయికల్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో గణతంత్ర వేడుకలు



**రాయికల్,జనవరి26(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను భారతదేశ రాజ్యాంగ గొప్పతనం, ప్రజాస్వామ్య పరిరక్షణ తదితర అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరంగా తెలియజేశారు.గత నాలుగు రోజులుగా పాఠశాల స్థాయిలో నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రాజశేఖర్,చెరుకు మహేశ్వర శర్మ,పి.రమేష్, ఎండి.రాజమహమ్మద్, ఏ.పద్మ,జి. తరంగిని,ఏ.రజిత,శోభ,సిఆర్ పి కెరవీందర్, సిబ్బంద, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణా జనసేన పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**రాయికల్,జనవరి26(సూర్యరేఖ)** జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై ప్రేరణాత్మకంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "గణతంత్ర దినం అనేది కేవలం ఒక వేడుక మాత్రమే కాదు,రాజ్యాంగం ఇచ్చిన హక్కులను గుర్తు చేసుకుని,వాటిని కాపాడే బాధ్యతను ప్రతి పౌరుడు స్వీకరించాల్సిన రోజు. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాలు సాగాలని జనసేన పార్టీ స్పష్టమైన సిద్ధాంతం"అని అన్నారు.అబద్ధాలు, అవినీతి రాజకీయాలకు తావులేకుండా నిజాయితీగా ప్రజల తరఫున నిలబడే రాజకీయ ఉద్యమమే జనసేన అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాధారం రాజలింగం,ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్,కావ్య,సిరీషా,సుధాకర్,జనసేన నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలు,జన సైనికులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతి బాధితుడికి న్యాయం జరిగితేనే రాజ్యాంగానికి సార్థకత...

**రాజ్యాంగ విలువలు,ఆశయాలకు లోబడి బాధ్యతాయుత పౌరులుగా జీవించాలి..**

**మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**





**మెదక్, జనవరి26(సూర్యరేఖ)** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీశ్రీనివాస రావు జాతీయ జెండా ఆవిష్కరించారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాతృభూమి కోసం ఎందరో మహానీయులు తమ ప్రాణాలను త్యాగప్రాయంగా అర్పించిన ఫలితంగా మనకు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డియస్పిలు ప్రసన్న కుమార్,నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్,రంగా నాయక్,సీఐలు,సందీప్ రెడ్డి,కృష్ణ మూర్తి, మహేష్,జర్జ్,శైలందర్,రాజశేఖర్ రెడ్డి,ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.

## రామంతపూర్ లో ఘనంగా భారత గణతంత్ర దినోత్సవ వేడుకల



**ఉప్పల్,జనవరి26(సూర్యరేఖ)** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రామంతపూర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ సమగ్రత,స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, జెండా వందనం చేసి దేశభక్తిని చాటారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వల్లపు జగన్ యాదవ్,రేవు నరసింహ కురుమ,తాళ్ల బాలకృష్ణగౌడ్,గడ్డం సాయికిరణ్,రవీందర్ రెడ్డి, బండి పద్మ, రఘుపతి గౌడ్,ఆది సత్యనారాయణ,శాగా రవి,చింతకింద ప్రవీణ్,సాధినేని గీత,కాపర్తి మోహన్ కృష్ణ,దర్శనాల సుధాకర్, పలుగుల అంజయ్య పటేల్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,తమ్మలి రవి,వల్లపు రజినీకాంత్,నర్సింగ్ రావు,నాసు సతీష్,భారత్, బొడ్డుపల్లి ఆనంద్,హరిబాబు,రామబ్రహ్మం, సువర్ణసిందే, కొండేరు స్రవంతి,వీణ,కీర్తి,పడిగం నగేష్, పబ్బాల రాము,నాసు రమేష్,మురళి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





**మందమర్రి,జనవరి26(సూర్యరేఖ)** సింగరేణి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ,ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ,లు హాజరై, ముందుగా గాంధీజీ,బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏరియాలోని 10మంది ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కోల్ ఇండియా పోటీల్లో బంగారు పతకం సాధించిన నీలాల శ్రీనివాస్ బృందం సభ్యులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్,సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ,అధికారుల సంఘం సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్ , ఏరియా పర్సనల్ డిజిఎం అశోక్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం.బాలాజీ భగవతిసీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ,జిఎం కార్యాలయ అధికారులు సిబ్బంది,అన్ని గనుల విభాగాల అధికారులు సంక్షేమ అధికారులు కార్మికులు, యూనియన్ నాయకులు సింగరేణి పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఉద్యోగులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

## ఐఐఆర్ఆర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..






**రాజేంద్రనగర్, జనవరి26 (సూర్య రేఖ)** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ లోని భారతీయ వరి పరిశోధన సంస్థలో ఘనంగా నిర్వహించారు. ఐఐఆర్ఆర్ డైరెక్టర్ ఆర్ఎం సుందరం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు టెక్నికల్ ఆఫీసర్లు సిబ్బంది డాక్టర్ మహేంద్రకుమార్ హరిప్రసాద్ శ్రీనివాస్ ప్రసాద్ ప్రసాద్‌బాబు నీరజ అంతుల్ వారీస్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరణ..



**బెల్లంపల్లి,జనవరి26(సూర్యరేఖ)** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బెల్లంపల్లి పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందని, అందులో వామపక్ష పార్టీలు కీలక భూమిక పోషించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పారిశ్రామిక వేత్తలకు అప్పనంగా అప్పగిస్తూ ధనికులను మరింత ధనికులుగా, పేదలను మరింత పేదలుగా మార్చే విధానాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ,జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, బీకేవైఎం జాతీయ కౌన్సిల్ సభ్యులు అక్కపెల్లి బాబు,పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,జిల్లా సమితి సభ్యులు గుండా చంద్రమాణిక్యం,కొండు బానేష్, బొంతుల లక్ష్మీనారాయణ,రత్నం రాజ్యం కొంకుల రాజేష్, మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు డీఆర్ సక్కుబాయి, నాయకులు బొంకూర్ రామచందర్, అందుగుల రాజేందర్,గోలేటి రాయలింగు, ఇనుముల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థి బలబలాలు చూసి టికెట్ ఇస్తాం






**జనసేన నాయకుడు నక్క మల్లేష్**

**కామారెడ్డి,జనవరి26(సూర్యరేఖ)**కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే జనసేన పార్టీ తరపున దరఖాస్తు పెట్టుకున్న అభ్యర్థుల బలబలాలు చూసి వారికి జనసేన పార్టీ తరపున బీఫామ్ ఇస్తామని జనసేన నాయకుడు నక్క మల్లేష్ తెలిపారు.కామారెడ్డి మున్సిపాలిటీలో ఇప్పటివరకు జనసేన పార్టీ కోసం 16వార్డుల్లో అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు వారిలో 8వ వార్డుకు చెందిన లక్ష్మీనరసగౌడ్ కు పార్టీ అధిష్టానం టికెట్ ఖరారు చేసింది.మిగతా అభ్యర్థుల కోసం సర్వే నిర్వహిస్తున్నామని,సర్వేలో అభ్యర్థికి ప్రజలలో మంచి పేరు ప్రజాధరణ ఉండి నీతి నిజాయితీగా ఉండే అభ్యర్థులకు టికెట్లు ఇచ్చే ఆలోచన అధిష్టానం నిర్ణయిస్తుందని నక్క మల్లేష్ తెలిపారు.కామారెడ్డి మున్సిపాలిటీలో కొందరు వ్యక్తులు జనసేన పార్టీ మాకు బీఫామ్ ఇచ్చిందని,మేము పోటీ చేస్తున్నామని,అబద్ధపు ప్రచారం చేస్తున్నారని వీటిని ఎవరు నమ్మవద్దని ఆయన అన్నారు.సర్వే ఆధారంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బీఫామ్ ఇస్తామని నక్క మల్లేష్ తెలిపారు

# హసన్ నగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు






**రాజేంద్రనగర్,జనవరి26(సూర్యరేఖ)**గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సులేమాన్ నగర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా హసన్ నగర్‌లోని చింతల్మెంట్ కిషోరి మసీదు సమీపంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్ నాయకత్వం వహించగా,బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ నయీమ్,రవి కుమార్, షకీల్ దస్తగీర్,షేక్ హస్సేన్ షానవాజ్,యూసఫ్, మక్బూల్,మొహమ్మద్ అలీ,సయ్యద్ అమీర్,జుబైర్ తదితర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**రాజేంద్రనగర్,జనవరి26(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్లోని శాంతి నికేతన్ స్కూల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శ్రీనివాస సేవా సమితి చైర్మెన్ పెండ్యాల సాయి మాలిక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో బహుమతులు సర్టిఫికెట్లు లోహాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీశైలం, భరత్,సాయి కిరణ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సంబరాలు



**రాయికల్,జనవరి26(సూర్య రేఖ):** జగిత్యాల జిల్లా రాయికల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.భారత రాజ్యాంగం ప్రపంచంలోనే నిఖిత రాజ్యాంగం సమానత్వం స్వేచ్ఛ,న్యాయం,సౌభ్రాతృత్వం అనే మూల సూత్రాలపై రూపుదిద్దుకున్న రాజ్యాంగం ప్రతి భారతీయుడికి హక్కుల్ని మాత్రమే కాదు బాధ్యతలు కూడా గుర్తు చేస్తుందని జగిత్యాల జిల్లా రాయికల్ తహశీల్దార్ నాగార్జున అన్నారు.వర్ణం,మత,కులం,లింగ బేధం,లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించిన గొప్ప పత్రమని తెలిపారు.ఈ గణతంత్ర దినోత్సవం మనకు ఒక ఆత్మ పరిశీలనకు అవకాశం కల్పిస్తుంది రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఆశీర్వదించడమే కాకుండా దేశాభివృద్ధికి తన వంతు పాత్రను నిజాయితీగా నిర్వర్తించాలని సంకల్పం చేయవలసిన సమయమన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ తహశీల్దార్ కార్యాలయం లో ఆర్ఐలు దాసరి పద్మయ్య,బద్ది దేవదాస్, రాజేందర్, రాజలింగం రామకృష్ణ,వినోద్,అన్ని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసరస్వతి శిశు మందిర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**రాజేంద్రనగర్,జనవరి26(సూర్యరేఖ)** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శ్రీ సరస్వతి శిశు మందిర్ శివరాంపల్లి పాఠశాలలో పాఠశాల ప్రబంధకారిణి అధ్యక్షులు సదాల చంద్రారెడ్డి, పెండ్యాల చంద్రమోహన్,లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అందులో భాగంగా ఫ్రీ ప్రైమరీ విద్యార్థుల ఆక్టివిటీస్, సాంస్కృతిక కార్యక్రమాలు,శారీరక అంశాలు యోగా,పిరమిడ్స్,డంబుల్స్ వంటి కార్యక్రమాలను వచ్చిన అతిథురందరినీ,పోషకులను అలరించాయి. గత సంవత్సరం నర్సరీ నుంచి 8వ తరగతి వరకు ప్రథమ,ద్వితీయ స్థానంలో వచ్చిన విద్యార్థులకు మల్లెల శ్రీనివాస్ రెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం ఇచ్చే నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి శ్రీకాంతాల రమేష్, కమిటీ కార్యదర్శి గొట్టెఅనిల్, కోశాధికారి కందాడ జంగారెడ్డి, సహాయ కార్యదర్శి షీలా సంతోష్ కుమార్,కమిటీ సభ్యులు గుమ్మడి మోహన్ రెడ్డి,సాంబ బిక్షపతి,సదాల శంకర్ రెడ్డి,హారతి చక్రపాణి,ఆకుల జగదీష్ గ్రామ పెద్దలు సదాల సూర్య రెడ్డి,వైఎన్.రెడ్డి,శ్రీరామ్ శ్రీధర్, ప్రధాన చార్యులు కావలి శ్రీనివాస్,ఆచార్య బృందం,పూర్వ విద్యార్థులు,పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

**అబ్బురపరిచిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థుల విన్యాసాలు**



**రాయికల్,జనవరి26(సూర్యరేఖ)** గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణం కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు.చిన్నారులు స్వతంత్ర సమర యోధుల వేషధారణలో వచ్చారు. అనంతరం విద్యార్థులతో పలు కూడలిలో దేశభక్తి పాటలతో స్వతంత్ర సమరయోధుల త్యాగాలని గుర్తుతెచ్చే విధంగా రోడ్ షో నిర్వహిస్తూ నృత్యాలు చేస్తూ అమ్మాయిలు,అబ్బాయిలు పిరమిడ్,కరాటే, తలతో టైల్స్ పగలగొట్టడం,బండిని చాతి పైనుంచి ఎక్కించడం వంటి విన్యాసాలు చేస్తూ చూపరులను ఆకట్టుకున్నారు.విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జె తిరుపతి రావు ప్రిన్సిపాల్ జే.వేణుగోపాల్ రావు,ఉపాధ్యాయులు పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా రవాణా శాఖ అధికారి చేతుల మీదుగా మత శిశు ఆటో స్టాండ్ వద్ద గణతంత్ర వేడుకలు



**రాయికల్,జనవరి26(సూర్యరేఖ) :** జగిత్యాల పట్టణంలో 77 వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం జిల్లా రవాణా శాఖా అధికారి చేతుల మీదుగా మాత శిశు సంక్షేమ దవాఖాన ఆటో స్టాండ్ ఆవరణలో డిటిఓ శ్రీనివాస్ జాతీయ పతాకవిష్కరణ చేశారు.కార్యక్రమం అనంతరం డిటిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ..డ్రైవర్ అంటే ఒక సమాజ సేవకుడు తాము చేసే వృత్తి సక్రమంగా చేయాలనీ మద్యం మత్తులో డ్రైవింగ్ చేయరాదని తప్పనిసరిగా అన్ని పత్రాలు,ప్రతి డ్రైవర్ తమ యూనిఫామ్ ధరించాలని,రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,ఆటో డ్రైవర్ ప్రతి ఒక్కరూ తమ విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని,ఏ సమయంలోనైనా అందుబాటులో ఉండేది ఒక ఆటో డ్రైవరన్న మాత్రమే అని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు అభిలాష్,రజాక్,మాత శిశు సంక్షేమ హాస్పిటల్ ఆటో రిక్షా అడ్డ అధ్యక్షులు చింత సుధీర్,బొల్లిశేఖర్,కాముడు శ్రీనివాస్,మాజీ కోశాధికారి శ్రీనివాస్,ఎండీ సలీం,ఎండీ కుద్బొద్దీన్,ఎండీ షకీల్,ఎండీ పాషా,రమేష్ తదితర ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పాల్గొని జెండాలను ఆవిష్కరించిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జనవరి26(సూర్యరేఖ)**

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా బీజేపీ పార్టీ కార్యాలయంలో ప్రాంగణంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా డివిజన్లోని పలు ప్రాంతాలలో రాజీవ్ గృహకల్ప,పింక్ కాలనీ ఆనంద్ నగర్,నేతాజీనగర్ చౌరస్తా, భావనరుషి కాలనీ మైలార్ దేవ్ పల్లి శిశు మందిర్ స్కూల్, బాబుల్ రెడ్డి నగర్ లో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ...ఎంతోమంది మహాను భావులు స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించి మన దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టారన్నారు.ఎంతోమంది మహానుభా



వుల త్యాగ ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవం అన్నారు.ప్రతి ఒక్కరం ఆ మహానుభావుల ఆశయ సాధనకు వారి సిద్ధాంతాలకు అనుగుణంగా వారి అడుగుజాడల్లో వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్,బుచ్చిరెడ్డి,మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్ శ్రీకాంత్ రెడ్డి,బబ్లూ మధుసూదన్ రెడ్డి,కే.బాబు సిహెచ్ రమణ రాజావర్ధన్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,



రమేష్ రెడ్డి ప్రభుదాస్,మజార్,పృధ్వీ రాజ్,ఎన్. జగన్,ఎన్ను శంకర్ రెడ్డి,రాజ్ కుమార్,అమర్ రామారావు అంజమ్మ బొల్ల రామకృష్ణ, యాదగిరి సునీల్ ఏ.శివ,సచిన్,షకీల్,గోవర్ధన్,దినకర్,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ మైలార్ దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్

**రాజేంద్రనగర్,జనవరి26(సూర్యరేఖ)** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి మన దేశం సర్వసత్తాక గణతంత్ర రాజ్యంగా అవతరించిన ఈ చారిత్రక శుభదినాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ మైలార్ దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.దేశ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన శుభాకాంక్షలు తెలిపారు.77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ లో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ బాబుల్ రెడ్డినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,బస్తీలలో జాతీయ జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,భారత రాజ్యాంగం అందించిన హక్కులు,బాధ్యతలను గుర్తుచేశారు.



స్వాతంత్ర్య సమరయోధుల అమూల్య త్యాగాలను స్మరిస్తూ,ఐక్యతతో ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో బాధ్యతాయుత భాగస్వాములమవుదామని అన్నారు.దేశ అభివృద్ధి,సమైక్యత,శాంతి కోసం ప్రతి పౌరుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.ఇలాంటి



కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి,క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత బలపరిచాయని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు,విద్యార్థులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఫోటోరైటప్ : నారాయణపేట జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ సిక్త పట్నాయక్,జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ల చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్న తహశీల్దార్ తిరుపతయ్య,ఎంపీడీవో సాయి లక్ష్మి,ఆర్ఐ బాలరాజ్,పోలీసు కానిస్టేబుల్ ఎస్.బుగ్గప్పలకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

**దామరగిద్ద,జనవరి26(సూర్య రేఖ) :**



ఫోటోరైటప్ : దామరగిద్ద మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తహశీల్దార్,గిర్ధవరి అవార్డులు అందుకున్నారు.

**దామరగిద్ద,జనవరి26(సూర్య రేఖ) :**

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - జెండా ఆవిష్కరించిన జీయర్ స్వామీజీలు

**రంగారెడ్డి :** గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాదు మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, రాజ్యాంగ విలువలను కాపాడటం, వైవిధ్యంలో ఐక్యతను సాధించాలనే బాధ్యతను గుర్తు చేసే పవిత్ర దినంగా శ్రీ రంగరామానుజ స్వామివారు వర్ణించారు . శ్రీ అహోబిల జీయర్ స్వామివారు మాట్లాడుతూ ఇది భారత ఆత్మను ప్రతిబింబించే జాతీయ పండుగని కొనియాడారు. “మన రాజ్యాంగ నిర్మాణానికి ప్రజాస్వామ్యమే పునాది. ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజల ద్వారా పాలనను అందించడానికి ఇది మార్గ నిర్దేశం చేస్తుంది. ఈ పవిత్ర దినాన... న్యాయం, సమానత్వం, సోదరభావం వంటి విలువలను మరింత పరిరక్షించడానికి పునరంకితమవుతూ ముందుకు సాగాలి. ఇవే ఒక బలమైన దేశానికి మూల స్థంభాలు.” అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమములో శ్రీ దేవనాథ జీయర్ స్వామివారు మాట్లాడుతూ మన జీవా ప్రాగణంలో ఈ నెల 21న జరికిన వ్యాస రచన పోటీలలో ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆరవ తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల్లో విలువల జాగృతి కై ప్రత్యేక జరిగిన వ్యాస, వక్తృత్వ పోటీల ఫలితాలు జీయర్ స్వాములు విడుదల చేసారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలో

**ఫైనల్స్ విజేతలు**

జెడ్పీహెచ్ఎస్ ఆసిఫ్నగర్ విద్యార్థిని 1వ స్థానం డి. లక్ష్మీ శ్లోక వక్తృత్వ విభాగంలో గెలుచుకున్నారు 2వస్థానం : అగస్తిరాథోడ్ గెలుచుకున్నారు.

వ్యాసరచన విభాగంలో విద్యార్థిని జూ.మేధా 1వ స్థానం గెలుచుకున్నారు, విద్యార్థిని వేదం 2వస్థానం గెలుచుకున్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన 132 విద్యార్థులు హైదరాబాద్లోని జీయర్ స్వామి వారి ఆశ్రమంలో రాష్ట్రస్థాయి ఫైనల్ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు . రాష్ట్రస్థాయి విజేతలకు బహుమతులు స్వయంగా చిన్నజీయర్ స్వామివారి చేతుల మీదుగా ప్రదానం చేయబడనున్నాయి... నేత్ర విద్యాలయం స్టూటెంట్స్ చేసిన ఎన్సిసి పెరేడ్ అందరిని మెప్పించింది. ఈ కార్యక్రమంలో జీన్స్ మెడికల్ కాలేజ్ నేత్ర విద్యాలయం స్టూటెంట్స్ మరియు జీవా గురుకులం వేద విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా బన్సీలాల్ నగర్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు..





**రాజేంద్రనగర్,జనవరి26(సూర్యరేఖ)** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బన్సీలాల్ నగర్ లో శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో బన్సీలాల్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.బన్సీలాల్ నగర్ 1వ లేన్,3వ లేన్‌లో శ్రీనివాస సేవ సమితి చైర్మన్ పెండ్యాల సాయి మల్లిక్,శ్రావణ్,దేవేందర్ వర్మ,మోహన్ బాబు,డాక్టర్ ముస్తాక్ ఖదీర్,యాదయ్య,రంగనాథ్ స్వామి,శివ కుమార్ సన్నీ రాజ్,సాయి కిరణ్,సాయినాథ్, సుజీత్,అవ్నాక్, మున్నా, సతీష్, భాస్కర్,అక్షిత్,చంద్రశేఖర్,శ్రీనివాస సేవా సమితి సభ్యులు, బన్సీలాల్ నగర్ అసోసియేషన్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపు ఓటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా తీసుకోవాల..

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యేటి.ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,జనవరి26 (సూర్యరేఖ)** క్రీడాకారులు గెలుపు ఓటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా తీసుకోని ముందుకు సాగాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ లో నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని వాలీబాల్, ఖోఖో కబడ్డీ క్రీడాకారులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.నవజ్యోతి యూత్ క్లబ్ సభ్యులు యువత కోసం క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయమని వారికి, క్రీడాకారులకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు.యువకులు క్రీడా పోటీలో రాణించాలని అన్నారు.

## వ్యాపారస్తుల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మందమర్రి,జనవరి26(సూర్యరేఖ)** పట్టణ మార్కెట్ వ్యాపార సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.సోమవారం మార్కెట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన జెండాను ఇటీవల జరిగిన వ్యాపార సంఘం ఎన్నికల్లో వ్యాపారస్థులచే ఎన్నుకోబడిన నూతన అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మార్కెట్ అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ...అత్యధిక మెజారిటీతో మూడోవ సారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీని ప్రకటించారు. సెక్రటరీగా మంద తిరుమల్ రెడ్డి,ట్రెజరర్ కడలి శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ గా గడ్డం అనిల్,జాయింట్ సెక్రటరీగా పవన్ (వెజిటేబుల్ మార్కెట్)లను ఎన్నుకున్నామని,మిగతా కమిటీ మెంబర్లను ఫిబ్రవరి మొదటి వారంలో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి మిగతా సభ్యులను ఎన్నుకుంటామని తెలిపారు.

## అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు మాత్రమే ప్రెస్ అని రాసుకోవాలి..

**సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక**

**మంచిర్యాల,జనవరి26(సూర్యరేఖ)** సమాచార పౌర సంబంధాలశాఖ నుండి అధికారికంగా అక్రిడిటేషన్ కార్డులు కలిగిన జర్నలిస్టులకు మాత్రమే తమ వాహనాలపై ప్రెస్ అని రాసుకునేందుకు అనుమతి ఉందని ప్రమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు.అక్రిడిటేషన్ లేని వ్యక్తులు,ఇతర సంస్థలకు చెందిన వారు వాహనాలపై ఇష్టారీతిన 'ప్రెస్'అని రాసుకోవడం మోటారు వాహన చట్టానికి విరుద్ధమని తెలిపారు.నిబంధనలు ఉల్లంఘిస్తూ అనధికారికంగా 'ప్రెస్' స్టిక్కర్లు వినియోగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో విధి నిర్వహణలో ఉన్న సమయంలో సంబంధిత జర్నలిస్టులు ప్రభుత్వం జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డును తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు.వాహనాలపై అనధికారిక 'ప్రెస్'స్టిక్కర్లను గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,